# తెలుగురాష్ట్రం

APTEL/2016/66202

తెలుగు దినపత్రిక

అమలాపురం | సంపుటి : 10 సంచిక : 51 | ఎడిటర్ : ఎ. రాజశేఖర్ | శనివారం 12 ఏప్రిల్ 2025 | పేజీలు 8 వెల : 5/-

published : Amalapuram Vol:10 Issue : 51 12-04-2025 Editor : A.RAJASEKHAR Pages : 8 Rs: 5/-


## పీపీపీ విధానంలో వైద్య కళాశాలల నిర్మాణం..
## కమిటీ ఏర్పాటు చేసిన ఏపీ ప్రభుత్వం

అమరావతి ఏప్రిల్ 11 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

పీపీపీ విధానంలో వైద్య కళాశాలల నిర్మాణం, రాయితీ ఒప్పందాలపై రాష్ట్ర ప్రభుత్వం కమిటీ ఏర్పాటు చేసింది. పీపీపీ విధానంలో ఆస్పత్రుల నిర్మాణంపై కేపీఎంజీ కన్సల్టెన్సీ ప్రభుత్వానికి నివేదిక ఇచ్చింది. ఈ నివేదికపై కమిటీ అధ్యయనం చేయనుంది. వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ నేతృత్వంలో కమిటీని ఏర్పాటు చేస్తూ వైద్యారోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేశారు. కమిటీలో ఏపీఎంఎస్ఐడీసీ, ఎన్టీఆర్ వైద్యసేవా ట్రస్టు, వైద్యవిద్యా డైరెక్టర్ ఉండనున్నారు.

# బీసీల రక్షణ కోసం..
# ప్రత్యేక చట్టం

## పూలేకు సీఎం చంద్రబాబు ఘన నివాళి
## అమరావతిలో బీసీ స్టడీ సర్కిల్
## ఏర్పాటు చేసి సివిల్స్‌కు శిక్షణ



నూజివాడు ఏప్రిల్ 11 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

బీసీల రక్షణ కోసం ప్రత్యేక చట్టాన్ని త్వరలో తీసుకురాబోతున్నామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. బీసీలకు 55 కార్పొరేషన్లు పెట్టామని అన్నారు. బీసీలకు ప్రత్యేక ప్రణాళిక తీసుకువచ్చామని చెప్పారు. అన్నివర్గాల కంటే మిన్నగా బీసీవర్గాలను ముందుకు తీసుకువెళ్లడమే ప్రభుత్వ లక్ష్యమని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. శుక్రవారం %ఋఝుఎబ% ఏలూరు జిల్లా నూజివీడు నియోజకవర్గం అగిరిపల్లి మండలం వడ్లమను గ్రామంలో సీఎం చంద్రబాబు పర్యటించారు. సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలేకు చంద్రబాబు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వడ్లమానులో బీసీ సామాజిక వర్గంతో సీఎం చంద్రబాబు ముఖాముఖి నిర్వహించారు. పాడిరైతు నక్కనబోయిన కోటయ్య ఇంటికి చంద్రబాబు వెళ్లారు. కుటుంబ సభ్యులతో మాట్లాడారు. వారి ఆదాయ, ఇతర సమస్యలను సీఎం చంద్రబాబు అడిగి తెలుసుకున్నారు. ప్రజావేదికకు వెళ్లే మార్గంలో ఒక బార్బర్ షాపు వద్ద ఆగారు. షాపు యజమాని బత్తుల జగన్నాథంతో మాట్లాడారు. ఆయన సమస్యలను సీఎం చంద్రబాబు అడిగి తెలుసుకున్నారు. ఆదాయం పెంచుకోవడానికి ఆధునిక ఎక్విప్‌మెంట్, పరికరాల కిట్‌ను జగన్నాథంకు సీఎం చంద్రబాబు అందజేశారు. అనంతరం రాష్ట్ర గృహ నిర్మాణం, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అధ్యక్షతన జరిగిన ప్రజావేదిక సభలో సీఎం చంద్రబాబు ప్రసంగించారు. విదేశాల్లో చదువుకోవాలనే వారికి ఒక్కొక్కరికి రూ. 15 లక్షలు ఇస్తున్నామని చెప్పారు. ఈ ప్రభుత్వం వెనుకబడిన వర్గాల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోందని సీఎం చంద్రబాబు తెలిపారు. అమరావతిలో బీసీ స్టడీ సర్కిల్ ఏర్పాటు చేసి సివిల్స్‌కు శిక్షణ ఇస్తామని

- తరువాయి 2లో..



మరికొన్నిఫొటోలు 3వ పేజీలు



## మంత్రుల పేషీలలోని చెద పురుగులను
# ఏరి వేస్తున్న చంద్రబాబు ..

అమరావతి ఏప్రిల్ 11 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఏపీ ప్రభుత్వంలో కీలక నిర్ణయాలు జరుగుతున్నాయి. ప్రభుత్వం ఏర్పడి పది నెలల కాలం పూర్తి అవుతోంది. ఈ సమయంలో మంత్రుల పని తీరు పైన ముఖ్యమంత్రి ఫోకస్ చేసారు. ఇప్పటికే మంత్రులకు ర్యాంకులు ఇస్తున్నారు. సమర్ధవంతంగా పని చేయాలని సూచిస్తున్నారు. ఇదే విధం గా మంత్రుల పేషీలు.. వారి సిబ్బంది పైనా ఫోకస్ చేసారు. ప్రభుత్వం ఏర్పాటైన తొలి రోజుల్లోనే మంత్రులు తమ సిబ్బంది నియామకంలో కీలక సూచనలు చేసారు. కాగా, ఇప్పుడు మంత్రులు ఏరి కోరి తెచ్చుకొని.. విమర్శలకు కారణమవుతున్నవారి పైన కఠిన చర్యలకు సిద్దమయ్యారు. తాజాగా తీసుకున్న నిర్ణయంతో మంత్రుల పేషీల్లో సంచలనంగా మారుతోంది. చంద్రబాబు నిర్ణయంతో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత మంత్రులు తమ వ్యక్తిగత.. పేషీ సిబ్బంది విషయంలో ఏ రకమైన విమర్శలకు తావు లేకుండా నిర్ణయాలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. కొందరు మంత్రుల పేషీల్లో సిబ్బందిపైన ఆరోపణలు ఉన్నాయి. కొద్ది రోజుల క్రితం హెూం మంత్రి అనిత సిబ్బంది విషయంలో ఆరోపణలు రావటంతో తప్పించారు. ఆ తరువాత మంత్రులు అలర్ట్ అయ్యారు. కొందరు మంత్రుల ఓఎస్డీలు, పేషీ సిబ్బంది పైన విమర్శలు వినిపిస్తున్నాయి. వైసీపీ హయాంలో పని చేసిన వారినే కొందరు మంత్రులు కొనసాగించటం పైన ఫిర్యాదులు అందాయి. అయితే, కీలక శాఖల మంత్రుల వద్ద పని చేస్తున్న కొందరు సిబ్బంది పైన వస్తున్న విమర్శలతో ముఖ్యమంత్రి నివేదికలు కోరారు. వాటి ఆధారంగా చర్యలు తీసుకుంటున్నారు. కొల్లు ఓఎస్డీ తొలిగింపు తాజాగా మంత్రి కొల్లు ఓఎస్డీ తొలిగింపు వ్యవహారం మంత్రుల వద్ద చర్చగా మారింది. ఎక్సైజ్, గను ల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర వద్ద ఓఎస్డీగా పనిచేస్తోన్న రాజాబాబును ప్రభుత్వం పక్కన పెట్టిం ది. రాజాబాబు గనులశాఖ అధికారి. ఆ శాఖలో జాయింట్‌డైరెక్టర్‌గా పనిచేస్తూ 2024 మార్చి లో పదవీ విరమణ పొందారు.
కూటమి ప్రభుత్వం వచ్చాక ఆయన్ను కొల్లు రవీంద్రకుఓఎస్డీగా తీసుకోవాలని సంప్రదింపులు జరిగిన సమయంలోనే తీవ్ర

- తరువాయి 2లో..

## ఏపీలోని ఇంటర్ విద్యార్థులకు బిగ్ అలర్ట్.
## నేడు ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలు



అమరావతి ఏప్రిల్ 11 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఏప్రిల్ 12న 11గంటలకు ఇంటర్ మొదటి, రెండవ సంవత్సర ఫలితాలను విడుదల చేస్తున్నట్లు తెలిపారు. ఫలితాలను https://resultsbie.ap.gov.in/ వెబ్ సైట్లో చూసుకోవచ్చు. కాగా,ఫలితాలతో పాటు మార్క్ మెమోలను సైతం విద్యార్థులకు వాట్స్ ప్ ద్వారా పంపనున్నట్లు ఇంటర్ అధికారులు వెల్లడించారు.. మొదటి సంవత్సరం పరీక్షలు మార్చి 1వ తేదీ నుంచి 19వ తేదీ నిర్వహించగా.. రెండో సంవత్సరం ఇంటర్ ఎగ్జామ్స్ మార్చి 3వ తేదీ నుంచి 20వ తేదీ వరకు నిర్వహించారు. ఇక విద్యార్థులకు పరీక్ష ఫలితాలు తెలుసుకునేందుకు మల్టిపుల్ ఆప్షన్స్ అందుబాటులో ఉన్నాయి. ఆన్‌లైన్‌లో వాట్సాప్ లేదా ఎస్ఎంఎస్ ద్వారా సులభంగా ఫలితాలను తెలుసుకోవచ్చు. ఏపీ ఇంటర్ ఎగ్జామ్స్ ఫలితాలు తెలుసుకోవడానికి ముందుగా %ఎఱఋఝజూ.స్త్రశీజ. ఱఅ% అధికారిక వెబ్సైట్లో సులభంగా తెలుసుకోవచ్చు.

### వాట్సప్‌లోనూ పొందొచ్చిలా..

- మీ మొబైల్‌లో వాట్సప్ యాప్ ఓపెన్ చేయండి
- 95523 00009 నంబర్‌కు Hi అని మెసేజ్ పంపండి
- రిప్లైలో వచ్చే ఆప్షన్లలో Select Service అని ఎంచుకోండి
- తర్వాత Education Services అనే ఆప్షన్ క్లిక్ చేయండి
- ఇంటర్ పరీక్షల ఫలితాలను డౌన్‌లోడ్ చేసుకోండి అని కనబడుతుంది.
- ఫలితాల డౌన్‌లోడ్ ఆప్షన్ యాక్టివ్ అయిన తర్వాత మీ హాల్‌టికెట్ ఎంటర్ చేయండి
- ఆ తర్వాత కొద్ది నిమిషాలకు మీ వాట్సప్ నెంబర్‌కు వచ్చే ఫలితాలు/మార్కుల షార్ట్ మెమో పీడీఎఫ్‌ని డౌన్‌లోడ్ చేసుకోండి.

## ఓటరు దేవుళ్లకు లోకేష్
# 'పట్టా'భిషేకం

- 4వ రోజుకి చేరిన మన ఇల్లు - మన లోకేష్
- మంత్రి నారా లోకేష్.. ప్రేమ కానుక..!
- పసుపు.. కుంకుమ.. నూతన వస్త్రాలు..
- శాశ్వత ఇంటి పట్టాలు..లబ్ధిదారులకు అందజేత
- హామీలు.. యుద్ధ ప్రాతిపదికన అమలు.
- నా గుండెల్లో పెట్టుకుంటా.. నారా లోకేష్ భావోద్వేగం..!
- ఈ నెల 13న వంద పడకల ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన
- మంగళగిరిలో శాశ్వత ఇంటి పట్టాల పంపిణీ
- రత్నాల చెరువుకు చెందిన 600 మందికి
- మహానాడు ప్రాంతానికి చెందిన వారికి 430 పట్టాలు..
- మహాత్మా జ్యోతిరావు పూలే కు ఘన నివాళి








మంగళగిరి ఏప్రిల్ 11 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

రాష్ట్ర ఐటి , విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మంగళగిరి నియోజకవర్గ ప్రజలకు ప్రేమ పూర్వక కానుకలు అందించారు. లబ్ధిదారులకు పసుపు కుంకుమ నూతన వస్త్రాలు పెట్టి శాశ్వత ఇంటి

- తరువాయి 2లో..

## ఒంటిమిట్ట రామయ్యకు.. స్వర్ణ కిరీటాల సమర్పణ



ఇంటిమిట్ట ఏప్రిల్ 11 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

ఒంటిమిట్ట, ఆంధ్ర ప్రభ బ్యూరో ( రాయలసీమ) : శ్రీ రామనవమి ఉత్సవాల వైభవంతో కనువిందు చేస్తున్న ఒంటిమిట్ట కోదండరామస్వామికి ఈరోజు రూ.6 కోట్ల విలువైన మూడు బంగారు కిరీటాల సమర్పణ జరిగింది. ప్రముఖ పెన్నా సిమెంట్ సంస్థ అధినేత పెన్నా ప్రతాప రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసివచ్చి స్వామికి సమర్పించారు.
ఇవాళ ఆలయంలో జరిగిన కార్యక్రమంలో ఆ కిరీటాలను వారు తిరుమల తిరుపతి దేవస్థానాల (టీటీడీ) ధర్మకర్తల మండలి చైర్మన్ బీఆర్ నాయుడు, కార్యనిర్వహణాధికారి శ్యామలరావులకు

- తరువాయి 2లో..

## వేసవి రద్దీ.. తిరుపతికి 14 ప్రత్యేక రైళ్లు..

తిరుపతి ఏప్రిల్ 11 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)

**తిరుపతి-మచిలీపట్నం ప్రత్యేక రైలు (07121) ప్రతి ఆదివారం రాత్రి 10.20 గంటలకు తిరుపతిలో బయల్దేరి మరుసటి రోజు ఉదయం 7.30 గంటలకు మచిలీపట్నం చేరుకోనుంది. అలాగే, మచిలీపట్నం-తిరుపతి ప్రత్యేక రైలు (07122) ప్రతి సోమవారం సాయంత్రం 5.40 గంటలకు మచిలీపట్నంలో బయల్దేరి మరుసటిరోజు తెల్లవారుజామున 3.20 గంటలకు తిరుపతికి చేరుకోనుంది. ఇరువైపులా రేణిగుంట, గూడూరు, నెల్లూరు, ఒంగోలు, చీరాల, తెనాలి, విజయవాడ, గుడివాడ, పెడన స్టేషన్లలో ఆగే ఈ ప్రత్యేక రైళ్లలో సెకండ్ ఏసీ, థర్డ్ ఏసీ, స్లీపర్‌తో పాటు జనరల్ సెకండ్ క్లాస్ కోచ్‌లు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు.**



### చర్లపల్లి-శ్రీకాకుళం ప్రత్యేక రైళ్ల వేళలివే..

అలాగే, చర్లపల్లి– శ్రీకాకుళం రోడ్డు మధ్య మొత్తం 24 సర్వీసులు నడపనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే తెలిపింది. ఏప్రిల్ 11 నుంచి జూన్ 27 వరకు ప్రతి శుక్రవారం చర్లపల్లి– శ్రీకాకుళం రోడ్డు రైలు (07025)బీ ఏప్రిల్ 12వ తేదీ నుంచి జూన్ 28 వరకు ప్రతి శనివారం శ్రీకాకుళం రోడ్డు– చర్లపల్లి (07026)

- తరువాయి 2లో..

https://epaper.teluguraastram.com
తెలుగురాష్ట్రం దినపత్రిక

# సంపాదకీయం

## కన్నీరు కార్చడమే దేశద్రోహమా?

ఉత్తరాది రాష్ట్రాలు ఆశ్చర్యకరమైన వార్తలకు జన్మనిస్తాయి. ఉత్తర ప్రదేశ్ పవర్ కార్పొరేషన్ ఉద్యోగి సాఖిబ్ ఖాన్ (35)ను ఉద్యోగం నుంచి తొలగించారనేది అటువంటి తాజా వార్త. సాఖిబ్ ఖాన్ సహారన్‌పూర్ జిల్లా కైలాష్‌పురిలో విద్యుత్ సంస్థకు చెందిన సబ్ స్టేషన్‌లో కాంట్రాక్టు మీద లైన్ మన్‌గా పని చేస్తున్నాడు. మార్చి 31న ఈద్ నమాజ్ అయి పోయిన తర్వాత పాలస్తీనా జెండా పట్టుకుని ఫొటో దిగి, ఆ ఫొటోను సోషల్ మీడియా మీద పంచుకున్నాడు.

ఆ విషయం తెలిసిన వెంటనే పోలీసులు ఆయనను పిలిచి రెండు గంటల పాటు ప్రశ్నించి ఏ నేరారోపణలూ, కేసూ లేకుండా వదిలివేశారు. ఆయన మీద ఏ చర్యా తీసుకోకపోతే నిరసన ప్రదర్శనలు చేస్తామని స్థానిక సంఘ్ పరివార్ సంస్థలు పోలీసులను హెచ్చరించాయి. ఈలోగా ఈ విషయం విద్యుత్ శాఖ దృష్టికి వచ్చి, ఆ చర్యను దేశద్రోహ కర చర్యగా పరిగణించి, తక్షణమే ఆయనను ఉద్యోగం నుంచి తొలగించారు.

అదే సమయంలో సహారన్‌పూర్‌లో అంబాలా రోడ్ ఈద్గాలో నమాజ్ ముగిసిన తర్వాత పాలస్తీనా జెండాను ప్రదర్శించిన కొందరు యువకుల వీడియో తమ దృష్టికి వచ్చిందని, వారిలో ఎనిమిది మందిని గుర్తించి దేశద్రోహ నేరానికి విచారణ జరపనున్నామని నగర పోలీస్ సూపరింటెండెంట్ వ్యోమ్ బిందాల్ వార్తాసంస్థలకు తెలిపాడు. ఈ యువకులు చేసిన నేరం ఏమిటి? చనిపోయిన వారికి కన్నీరు కార్చడం!

గత ముప్పై నెలలుగా గాజా మీద ఇజ్రాయెల్ బాంబు దాడులు సాగిస్తున్నది. యుద్ధ విరమణ ఒప్పందం మీద సంతకం చేసిన తర్వాత కూడా మారణహోమం కొనసాగిస్తున్నది. కళ్ళముందర ఘోరకలి సాగిపోతుంటే ఇంకేమీ చేయలేకపోయినా, 'మీ దుఃఖం పంచు కుంటున్నాము' అని పాలస్తీనీయుల పతాకను ప్రదర్శించడం అత్యంత మానవీయమైన, ప్రతీకాత్మక చర్య. సానుభూతి ఈ దేశంలో నేరమైపోయిన పాడు కాలానికి చేరాం.

నిజానికి పాలస్తీనా జెండా ప్రదర్శించడం, ఆ మాట కొస్తే స్నేహ సంబంధాలున్న ఏ దేశపు జెండానైనా ప్రదర్శించడం భారత చట్టాల ప్రకారం, ప్రత్యేకించి 'ది ఫ్లాగ్ కోడ్ ఆఫ్ ఇండియా 2002' ప్రకారం నేరం కాదు. దేశద్రోహం కాదు. కానీ గత రెండు సంవత్సరాలుగా, ముఖ్యంగా గాజా మారణకాండ ప్రారంభమైనప్పటి నుంచీ పాలస్తీనా బాధితుల పట్ల సంఘీభావం వ్యక్తం చేస్తూ ముహర్రం ఊరేగింపులోనో, ప్రార్థనల తర్వాతనో పాలస్తీనా పతాకం ప్రదర్శించిన వందల మంది మీద ఉత్తరాది రాష్ట్రాల పోలీసులు కేసులు బనాయిస్తున్నారు. కొందరి మీద చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం (ఉపా) కేసులు కూడా పెట్టారు. అదే సమయంలో ఇజ్రాయెల్‌కు అనుకూలంగా ఇజ్రాయెల్ జెండా ప్రదర్శిస్తూ ప్రదర్శనలు జరిపినవారి మీద ఎటువంటి కేసులూ లేవు.

దేశంగా పాలస్తీనాతో, పాలస్తీనా ప్రజల ఆకాంక్షలతో, చివరికి సాయుధ పోరాటం చేస్తుండిన పాలస్తీనా విమోచన సంస్థతో, దాని నాయకుడు యాసర్ అరాఫాత్‌తో భారత ప్రభుత్వానికీ, భారత దేశానికీ ఉండిన సంబంధాల నేపథ్యంలో చూస్తే ఈ కొత్త 'దేశద్రోహకర నేరం' ఆశ్చర్యం కలిగిస్తుంది.

బ్రిటిష్ ప్రభుత్వం బాల్ఫోర్ డిక్లరేషన్ ద్వారా పాలస్తీనాలో యూదులను స్థిరపరచడానికి ప్రయత్నాలు ప్రారంభించిన నాటి నుంచీ భారత వలస వ్యతిరేక జాతీయోద్యమ నాయకులందరూ బ్రిటిష్ ప్రభుత్వ చర్యలను వ్యతిరేకిస్తూ, పాలస్తీనాకు సంఘీభావం ప్రకటించడం ప్రారంభించారు. 1938లోనే ఒక వ్యాసంలో గాంధీ 'ఇంగ్లండ్ ఇంగ్లిష్ వాళ్లకూ, ఫ్రాన్స్ ఫ్రెంచి వాళ్లకూ ఎలా చెందుతుందో, అదే విధంగా పాలస్తీనా కూడా అరబ్బులకు చెందుతుంది. అరబ్బుల మీదికి యూదులను రుద్దడం తప్పు, అమానుషం' అన్నారు.

పాలస్తీనాను విభజించి ఇజ్రాయెల్ ఏర్పాటు చేయాలనే ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ తీర్మానానికి 1947 లోనే భారతదేశం వ్యతిరేకంగా ఓటు వేసింది. ఇజ్రాయెల్ ఏర్పాటును 1950లో ఆమోదించినప్పటికీ, 1992 దాకా దౌత్య సంబంధాలు నెలకొల్పలేదు. పాలస్తీనా మీద ఇజ్రాయెల్ దురాక్రమణను ఖండిస్తూ... 'పాలస్తీనా పాలస్తీనీయులదే' అని అంతర్జాతీయ వేదికల మీద మాట్లాడుతూ, ఐక్యరాజ్యసమితిలో ఇజ్రాయెల్ వ్యతిరేక తీర్మానాలను సమర్థిస్తూ వచ్చింది భారతదేశం.

ఇజ్రాయెల్ మీద సాయుధ పోరాటం ప్రారంభించిన పాలస్తీనా విమోచన సంస్థ (పీఎల్‌ఓ)ను 'పాలస్తీనా ప్రజల ఏకైక, సాధికార ప్రతినిధి'గా గుర్తించి, 1974లోనే ఢిల్లీలో కార్యాలయాన్ని ఏర్పాటు చేసుకోవడానికి భారత ప్రభుత్వం అనుమతించింది. 1980 నాటికి పీఎల్‌ఓతో పూర్తి స్థాయి దౌత్య సంబంధాలు ఏర్పరచుకున్నది.

1988 నవంబర్ స్వాతంత్ర్య ప్రకటనతో ఏర్పాటైన పాలస్తీనాను గుర్తించిన తొలి అరబేతర దేశం భారతదేశమే! గాజాలో 1996లోనే భారత ప్రభుత్వ ప్రతినిధి కార్యాలయం స్థాపించింది. అదే సమయంలో 1990ల నుంచే ఇజ్రాయెల్‌తో కూడా భారత ప్రభుత్వం వాణిజ్య సంబంధాలు ప్రారంభించింది. దీంతో పాలస్తీనా నాయకులలో వ్యక్తమైన అనుమానాలను కూడా భారత నాయకులు కొట్టివేస్తూ వచ్చారు.

పీఎల్‌ఓ అధ్యక్షుడు యాసర్ అరాఫాత్ 1997 నవంబర్‌లో భారత పర్యటనకు వచ్చినప్పుడు ఎన్నో వాణిజ్య, పారిశ్రామిక సహకార, సాంస్కృతిక సంబంధాల ఒప్పందాల మీద సంతకాలు జరిగాయి. అప్పుడే అరాఫాత్ హైదరాబాద్‌కు కూడా వచ్చి ఇండో–అరబ్ భవన సముదాయానికి పునాది వేశారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి గౌరవ డాక్టరేట్ స్వీకరించారు.

ఈ సుహృద్భావాన్నీ, సంఘీభావాన్నీ తోసివేస్తూ, 2014 తర్వాత భారత ప్రభుత్వం అధికారికంగా తన వైఖరి మార్చుకోకుండానే, అనధికారికంగా పాలస్తీనాకు దూరంగా, ఇజ్రాయెల్‌కు దగ్గరగా జరుగుతూ వచ్చింది. ఆ దేశాన్ని సందర్శించిన తొలి భారతీయ ప్రధానిగా నరేంద్ర మోదీ 2017 జూలైలో ఇజ్రాయెల్ వెళ్లి బెంజమిన్ నెతన్యాహూను కౌగిలించుకుని సాన్నిహిత్యాన్ని ప్రకటించారు.

అక్కడి నుంచి ఆ సంబంధాలు మరింత బలపడుతూ, 2023 అక్టోబర్ 27న, మారణహోమం మొదలైన ఇరవై రోజుల తర్వాత ఇజ్రాయెల్ దాడిని ఆపి, శాంతి ఒప్పందానికి రావాలని ఐక్యరాజ్య సమితిలో ప్రవేశపెట్టిన తీర్మానానికి భారత ప్రభుత్వం ఓటు వేయకుండా ఉండి పోయింది. మరి, అరవై వేల మరణాలకు కన్నీరు కార్చడం, సానుభూతి ప్రకటించడం దేశద్రోహకర నేరమవుతుందా?

## భారతిపై సోషల్ మీడియాలో
# అనుచిత వ్యాఖ్యలపై షర్మిల ఆగ్రహం

### -కూటమి ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్



**విజయవాడ ఏప్రిల్ 11 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**
రాజకీయ కక్ష్యతో కుటుంబాలను రోడ్డు మీదకు లాగవద్దని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి సతీమణి భారతి రెడ్డి మీద సోషల్ మీడియాలో చేసిన వ్యాఖ్యలపై షర్మిల స్పందించారు. సోషల్ మీడియాలో భారతి రెడ్డిపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం చాలా బాధాకరమని చెప్పారు. శుక్రవారం విజయవాడలోని కాంగ్రెస్ కార్యాలయంలో షర్మిల మీడియాతో మాట్లాడారు. ఇలాంటి నీచపు కామెంట్స్ తీవ్రవాదంతో సమానమని అన్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడే వారిని నడి రోడ్డు మీద ఉరి తీసినా తప్పులేదని వైఎస్ షర్మిల మండిపడ్డారు. సోషల్ మీడియాలో అసభ్యంగా మాట్లాడే వాళ్లపై, రేటింగ్స్ కోసం ఎంటర్‌టైన్ చేసే యూట్యూబ్ ఛానళ్లపై కఠిన చర్యలు ఉండాల్సిందేనని వైఎస్ షర్మిల హెచ్చరించారు. ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమాజం ఇలాంటి మకిలీ చేష్టలను హర్షించదని చెప్పారు. ఏ పార్టీ వాళ్లైనా, ఎంతటి వాళ్లైనా శిక్ష పడాలని అన్నారు. వ్యక్తిత్వ హననానికి పాల్పడే నీచపు వ్యవస్థ ఒక్క మన రాష్ట్రంలోనే ఉందని వైఎస్ షర్మిల ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విష సంస్కృతికి బీజం వేయొద్దని వైఎస్ షర్మిల అన్నారు. సోషల్ మీడియా వేదికగా అసభ్యకర పోస్టులు పెట్టే వాళ్లపై కూటమి ప్రభుత్వం కఠినంగా వ్యవహారించాలని అన్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని ఇలా చేయడం తగదని చెప్పారు. కొంత మంది రక్త సంబంధాన్ని మరిచారని, మనిషి పుట్టుకను సైతం అనుమానించి రాక్షసానందం పొందారని విమర్శించారు. అన్యం పుణ్యం ఎరుగని పసి పిల్లలను సైతం ఇందులోకి తీసుకురావడం బాధ కలిగిస్తోందని చెప్పారు. ఈ దారుణ సంస్కృతిని వెలివేయడానికి అన్ని పార్టీలు ముందుకు రావాలని షర్మిల కోరారు.

## బీసీల రక్షణ కోసం..ప్రత్యేక చట్టం

మాటిచ్చారు. ప్రతీ ఏడాది రూ.1000 కోట్లతో ఆదరణ పథకం అమలు చేస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. సామాజిక సంస్కర్త, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు గోవిందరావు పూలే జయంతి చేసుకోవడం ఒక చరిత్ర అని సీఎం చంద్రబాబు అభివర్ణించారు. ఆయన జయంతిని వాడవాడలా చేస్తున్నామంటే, ఆయన స్ఫూర్తి ఎంతో తెలుస్తుందని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీల హక్కుల కోసం జ్యోతిరావు పూలే పోరాడారని ఉద్ఘాటించారు. మన రాష్ట్రంలో మహిళల చదువు ఆవశ్యకతను గుర్తించి మహిళా యూనివర్సిటీని దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ఏర్పాటు చేశారని సీఎం చంద్రబాబు గుర్తుచేశారు. మూఢ నమ్మకాలపై జ్యోతిరావు పూలే రాజీ లేని పోరాటం, ఉద్యమాలు చేశారని సీఎం చంద్రబాబు చెప్పారు. టీడీపీ వచ్చేంత వరకు బలహీన వర్గాలకు న్యాయం జరుగలేదని అన్నారు. వారికి న్యాయం చేసిన ఏకైక పార్టీ టీడీపీనేనని తెలిపారు. టీడీపీకి వెన్నెముక బలహీన వర్గాలు.. అలాంటి వారిని పూర్తిగా ఆదుకుంటామని సీఎం చంద్రబాబు మాటిచ్చారు. దేవాలయాల్లో పని చేసే నాయీ బ్రాహ్మణులకు రూ.25వేలు గౌరవ వేతనం ఇస్తున్నామని ప్రకటించారు. బీసీల రిజర్వేషన్లను 26 నుంచి 34 శాతం పెంచడానికి చర్యలు చేపట్టామని అన్నారు. బీసీల రక్షణకు చట్టం రూపొందించడానికి ఒక కమిటీని వేశామని తెలిపారు. కమిటీ నివేదిక వచ్చిన వెంటనే చట్టం తీసుకువస్తామని తెలిపారు. నూజివీడును పూర్తిగా అభివృద్ధి చేసేందుకు మంత్రి పార్థసారథికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అప్పులు చేసి అవినీతికి పాల్పడితే ఆ సమాజం మనుగడ సాగదని చెప్పారు. అన్ని చేయాలని ఉంది.. కానీ గల్లా పెట్టె ఖాళీ అయ్యిందని సీఎం చంద్రబాబు అన్నారు. అప్పులు అడగాలంటే ఆంక్షలు పెడుతున్నారని సీఎం చంద్రబాబు చెప్పారు. ఈ రోజు హైదరాబాద్‌లో ఎక్కడ చూసినా తానూ చేసిన అభివృద్ధే కనిపిస్తోందని తెలిపారు. ఏపీలో సూపర్ సిక్స్ పథకాలు పెట్టాను.. ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. డ్వాక్రా సంఘాలు పెట్టాను.. పొదుపు సంఘాలు తానే ప్రారంభించానని గుర్తు చేశారు. డ్వాక్రా సంఘాలు తన మానస పుత్రిక అని ఉద్ఘాటించారు. రేపో, ఎల్లుండో తల్లికి వందనం ఇస్తున్నామని, ఎంత మంది ఉంటే అందరికీ తల్లికి వందనం ఇస్తామని తెలిపారు. మన రాష్ట్రంలో సంతాన రేటు 1:1.5 రేషియాలో ఉందన్నారు. 2035 నాటికి ఇలాగే జనాభా తగ్గిపోతుందని చెప్పారు. అందుకే సంతాన రేటు రెండుకు పెరగాలని అన్నారు. చింతలపూడి లిఫ్ట్ ఇరిగేషన్‌ను తానే పూర్తి చేస్తానని మాటిచ్చారు. మే నెల నుంచి రైతులకు రూ.20 వేల చొప్పున ఇస్తామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రూ.6 వేలు ఇస్తే, రాష్ట్రం రూ.14 వేలు ఇస్తుందని... అది మూడు విడతలుగా ఇస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. "అసెంబ్లీలో బూతులు మాట్లాడేవారు.. తనను బూతులు తిట్టారని సీఎం చంద్రబాబు చెప్పారు. అది గౌరవసభ కాదు, కౌరవ సభ అని అప్పుడే చెప్పా.. సీఎంగా అడుగు పెడతానని చెప్పానని, అలాగే అసెంబ్లీకి వచ్చానని గుర్తు చేశారు. ఆడపిల్లల క్యారెక్టర్‌ను హననం చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. సోషల్ మీడియాలో దారుణంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. మాజీ మంత్రి వివేకానంద రెడ్డిను హత్య చేసి గుండెపోటు అన్నారని.. తప్పులు చేసే వారిని ఉపేక్షించబోమని వార్నింగ్ ఇచ్చారు. అనంతపురం వెళ్లి జగన్ డ్రామాలు ఆడుతున్నారని ధ్వజమెత్తారు. ఇంతకు ముందు వైసీపీ హయాంలో తనను కూడా రాష్ట్రంలో తిరగనివ్వలేదని చెప్పారు. ఇప్పుడు స్వేచ్ఛగా తిరగనిస్తుంటే, రౌడీయిజం చేస్తున్నారని మండిపడ్డారు. నేరాలు చేసేవారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. పీ4 విధానంతో అందరి అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. డబ్బులు, సంపద అనేది అందరి జీవన ప్రమాణాలు మెరుగుపరిచేదిగా ఉండాలని తెలిపారు. ఒకరి వద్దే సంపద ఉండిపోకూడదని.. మరొకరు డబ్బులు లేకుండా, చదువు లేకుండా ఇబ్బంది పడకూడదని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్ర సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారధి, రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రి సవిత, ఏలూరు ఎంపి పుట్టా మహేష్ కుమార్ యాదవ్, కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు, బిసి సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రుల పేషీలలోని చెడ పురుగులను ఏరి వేస్తున్న చంద్రబాబు .

విమర్శలు వచ్చాయి. గనులశాఖలో పనిచేసినప్పుడు ఆయనపై అనేక విమర్శలు, ఆరోపణలు వచ్చాయి. అలాంటి అధికారిని మంత్రి ఓఎస్‌డీగా ఎలా తీసుకుంటారన్న ప్రశ్నలు వచ్చినా నాడు మంత్రి లెక్కపెట్టలేదు. రాజాబాబే ఓఎస్డీగా కావాలని పట్టుబట్టి మరీ తీసుకున్నారు. ఈ 10 నెలల పాలనలో గనులశాఖ పనితీరు, అప్పీల్ రివిజన్ కేసులపై అనేకానేక ఆరోపణలు వచ్చాయి. ఇక మరికొందరి మంత్రుల పేషీలో పని చేస్తున్న పాత కాపులు వివరాలను కూడా చంద్రబాబు తెప్పించుకున్నట్లు సమాచారం .. త్వరలోనే మరికొందర్ని కూడా ఇంటికి పంపనున్నట్లు టాక్..

## ఓటరు దేవుళ్లకు లోకేష్ 'పట్టా'భిషేకం

పట్టాలు అందజేశారు. దీనితో లబ్ధిదారుల ఆనందాలకు అవధులు లేకుండా పోయాయి. గత ఎన్నికలలో నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి లోకేష్ అమలు చేస్తున్నారు. మంగళగిరి నియోజక వర్గ ప్రజలకు ఇచ్చిన ప్రత్యేక హామీలను యుద్ధప్రాతి పదికన అమలుచేస్తామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మన ఇల్లు–మన లోకేష్ కార్యక్రమంలో భాగంగా నాలుగో రోజు శుక్రవారం ఉదయం మంగళగిరి డాన్ బాస్కో స్కూల్ వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సభలో రత్నాల చెరువుకు చెందిన 600 మంది పేదలకు శాశ్వత ఇంటి పట్టాలు అందజేశారు. కాగా మహానాడు ప్రాంతానికి చెందిన 430 మందికి పట్టాలు అందజేశారు. మొత్తం నాలుగవ రోజు 1030 మందికి పట్టాల పంపిణీ చేయడం విశేషం. ముందుగా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన సేవలను స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పించారు. అనంతరం మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. కొన్ని నిర్ణయాలు మన జీవితాలనే మార్చేస్తాయి. మంగళగిరిలో పోటీ చేయాలని 2019లో నేనొక నిర్ణయం తీసుకున్నా. మీ సమస్యలేంటో నాకు తెలియదు. నేనేంటో మీకు తెలియదు. ఎన్నికలకు 21 రోజుల ముందు టీడీపీ అభ్యర్థిగా పోటీచేశా. 5,300 ఓట్లతో ఓడిపోయా. మొదటి రోజు బాధ కలిగింది, ఆవేదన కలిగింది. రెండో రోజు నుంచి ఆ బాధ, ఆవేదన నాలో కసి పెంచింది. ప్రజలకు మంచి పనులు చేసి వారి మనస్సు గెలుచుకోవాలని ఆనాడే నేను నిర్ణయించుకున్నా.

**26 సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం**

ఒక్కసారి ఆలోచించండి. 2019 నుంచి 2024 వరకు ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ మీ ఆరోగ్యం కోసం ఎన్టీఆర్ సంజీవని తీసుకురావడం జరిగింది. తాడేపల్లిలో, మంగళగిరిలో, దుగ్గిరాలలో క్లినిక్ ఏర్పాటుచేసి నేటికీ కొనసాగిస్తున్నాం. ఈ రోజుకీ సొంత నిధులతో ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్నాం. కుటుంబంలో పెళ్లి జరిగితే పెళ్లి కానుక ఇస్తున్నాం. మహిళలు సొంత కాళ్లపై నిలబడేలా ఉచితంగా కుట్టు మిషన్ ఇవ్వడంతో పాటు శిక్షణ కూడా అందించాం. వారికి ఉపాధి కూడా కల్పిస్తున్నాం. గత ప్రభుత్వం నీరు సక్రమంగా అందించలేకపోతే వాటర్ ట్యాంకర్ల ద్వారా నీరు అందించాం. యువత క్రికెట్ ఆడేందుకు మంగళగిరి ప్రీమియర్ లీగ్ ఏర్పాటుచేశాం. కోవిడ్ సమయంలో ఆక్సిజన్ సిలిండర్లతో పాటు మందులు అందించాం. అమెరికా డాక్టర్ల ద్వార టెలిమెడిసిన్ అందజేశాం. ఈ విధంగా దాదాపు 26 సంక్షేమ కార్యక్రమాలు మంగళగిరి ప్రజల కోసం చేపట్టడం జరిగిందన్నారు.

**భారీ మెజారిటీ ఇచ్చారు.. లోకేష్ భావోద్వేగం..!**

మంగళగిరి నియోజకవర్గ ప్రజలు నాకు 91 వేల భారీ మెజారిటీ అందించారు ప్రజల్ని నా గుండెల్లో పెట్టుకుంటా అంటూ మంత్రి నారా లోకేష్ ఒకింత బాగోద్వేగానికి గురయ్యారు. 2024 ఎన్నికల్లో రెండు స్థానాల్లో పోటీ చేయాలని చాలా మంది చెప్పారు. ఐదేళ్లు కష్టపడ్డా, మంగళగిరి ప్రజల మనస్సు గెలుచు కున్నానని ఆనాడు చెప్పా. ఒకే స్థానం నుంచి పోటీ చేస్తా.. అది మంగళగిరి నుంచే పోటీచేస్తానని చెప్పా. ప్రచారంలో మీ వద్దకు వచ్చాను. ఏ మెజార్టీతో అయితే ఓడిపోయానో దాని పక్కన సున్నాపెట్టి 53వేల ఓట్లతో గెలిపించాలని కోరా. మీరు ఎంత ఎక్కువ మెజార్టీ ఇస్తే అంత బలమొస్తుందని చెప్పా. సర్వేల్లో కుప్పం కంటే ఒక్క శాతం వెనుకబడి ఉన్నాం. మీరు చూపించిన అభిమానం, ప్రేమ చూసి ఒక్క ఓటు అన్నా ఎక్కువ వస్తుందని బాబు తో ఛాలెంజ్ చేశా. మంగళగిరి ప్రజలు ఎవరూ ఊహించని విధంగా 91వేల ఓట్ల మెజార్టీతో గెలిపించి శాసనసభకు పంపించారని నారా లోకేష్ అన్నారు.

**ఈ నెల 13న వంద పడకల ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన**

మీరు ఇచ్చిన మెజార్టీ కొండంత బలం. దశాబ్దాల కల వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి. ఏపీలో మొదటి వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి మంగళగిరి నియోజకవర్గానికి శాంక్షన్ అయింది. ఈ నెల 13న శంకుస్థాపన చేస్తున్నాం. ఏడాదిలోగా పూర్తిచేస్తాం. చిల్లపల్లి శ్రీనివాసరావు బాధ్యత తీసుకుంటారు. పార్క్ లు, చెరువులను అభివృద్ధి చేస్తున్నాం. భూగర్భ డ్రైనేజీ, భూగర్భ వాటర్ పైప్ లైన్, భూగర్భ గ్యాస్, కరెంట్ ప్రాజెక్టులు చేపడుతున్నాం. జూన్, జులైలో ఆ కార్యక్రమాలు కూడా చేపడతాం. కొండ దిగువన లక్ష్మీ నరసింహస్వామి వారి దర్శనం తర్వాత పానకాల స్వామి గుడికి వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నామని చాలామంది చెప్పారు. దీంతో ఉచితంగా బస్సు ఏర్పాటుచేశాం. మంగళగిరి, తాడేపల్లి నుంచి ఎయిమ్స్ కు వెళ్లేందుకు రెండో బస్సు కూడా ఉచితంగా ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటుచేయడం జరిగింది. ఇచ్చిన ప్రతి హామీ పద్ధతి ప్రకారం నిలబెట్టుకుంటూ పోతున్నామని లోకేష్ అన్నారు.

**రోజురోజుకీ ఇంటి పట్టాల సంఖ్య పెరుగుతోంది**

దశాబ్దాలుగా ప్రభుత్వ భూముల్లో నివాసం ఉంటున్న ఇళ్లకు శాశ్వత ఇంటి పట్టా ఇవ్వాలని ఆనాడు కోరారు. తొలి విడత సంవత్సరంలోగానే ఇస్తానని చెప్పా. ఎండోమెంట్, రైల్వే భూముల్లో నివాసం ఉంటున్న వారికి శాశ్వత ఇంటి పట్టాలు ఇచ్చేందుకు మరో సంవత్సరం పడుతుందని ఆనాడే చెప్పా. అటవీ, కాలువ, కొండపోరంబోకు భూములకు కొంత సమయం పడుతుంది. ఇచ్చిన హామీ నిలబెట్టుకునేందుకే మీ లోకేష్ ఈ రోజు మీ ముందు నిలబడ్డాడు. కూటమి నాయకులందరూ కలిసికట్టుగా అధికారులతో మీ ఇంటికి వచ్చి కప్పు కాఫీ కూడా తాగకుండా కొలతలు తీసుకుని వివరాలు సేకరించారు. రెవెన్యూ మంత్రి అనగాని తో మాట్లాడి సహకరించాలని కోరా. ఈ జీవో రాష్ట్ర ప్రజలకు కూడా పనికి వస్తుందని చెప్పా. అనగాని ప్రోత్సాహంతో ఈ రోజు మంగళగిరి నియోజకవర్గంలో మొదటి విడతలో సుమారుగా 3200 కుటుంబాలకు ఉచితంగా ఇంటి పట్టాలు ఎన్డీయే ప్రభుత్వం అందజేయడం జరుగుతోంది. ఈ సంఖ్య రోజురోజుకీ పెరుగుతోంది.

**మంగళగిరి నియోజకవర్గంలో అభివృద్ధి చేస్తాం**

ఈ ఆస్తి విలువ వెయ్యి కోట్ల రూపాయలు. నేనిచ్చే పట్టాతో వెంటనే రిజిస్టర్ చేసుకోవచ్చు. రెండేళ్ల తర్వాత అమ్ముకునే హక్కు కూడా వస్తుంది. శాశ్వత హక్కు ఎన్డీయే ప్రభుత్వం మీకు అందజేస్తోంది. ఇది మనందరి దశాబ్దాల కల. ఆ హామీని నిలబెట్టుకునేందుకే మీ ముందుకు వచ్చా. లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయాన్ని అభివృద్ధి చేస్తాం. విద్యాశాఖ మంత్రిగా లీప్ (లెర్నింగ్ ఎక్స్ లెన్స్ ఇన్ ఆంధ్రప్రదేశ్) కార్యక్రమాన్ని చేపడుతున్నాం. ఇందులో భాగంగా అంతర్జాతీయ ప్రమాణాలతో మొదటి స్కూల్ మంగళగిరి నియోజకవర్గంలోనే అభివృద్ధి చేయబోతున్నాం. 50 రోజుల్లో పాఠశాల రూపురేఖలు మారిపోవాలని అధికారులతో చెబుతున్నా. పట్టుదలతో పనిచేస్తున్నా.

**హామీలను యుద్ధప్రాతిపదికన అమలుచేస్తాం**

మంగళగిరి ప్రజలు అన్నివిధాలుగా నాకు అండగా నిలిచారు. అవినీతి రహిత పాలన అందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. మంగళగిరి ప్రజలను నా గుండెల్లో పెట్టుకుని అహర్నిశలు పనిచేస్తా. సూపర్ సిక్స్ లో కొన్ని హామీలు మే నెలలో నిలబెట్టుకోబోతున్నాం. మంగళగిరికి ఇచ్చిన ప్రత్యేక హామీలను యుద్ధప్రాతిపదికన అమలుచేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపీ పద్మశాలి వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నంద%శీ% అబద్దయ్య టిడిపి గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, టీటీడీ బోర్డు మెంబర్ శ్రీమతి తమ్మిశెట్టి జానకి దేవి నేతలు కాండ్రు శ్రీనివాసరావు ఆరుద్ర భూలక్ష్మి ఆకుల జయ సత్య షేక్ రియాజ్ తోటపార్థసారథి గుత్తికొండ ధనుంజయ రావు ఏపీఎంఎస్ఐడిసి చైర్మన్ మంగళగిరి నియోజకవర్గ జనసేన ఇన్చార్జి చిల్లపల్లి శ్రీనివాసరావు ఇంకా పలువురు టిడిపి కూటమి నేతలు పాల్గొన్నారు.

## వేసవి రద్దీ.. తిరుపతికి 14 ప్రత్యేక రైళ్లు..

మధ్య ఈ ప్రత్యేక రైళ్లు నడుస్తాయి. చర్లపల్లిలో ప్రతి శుక్రవారం రాత్రి 9.15 గంటలకు బయల్దేరనున్న రైలు (07025) మరుసటి రోజు మధ్యాహ్నం 12.15 గంటలకు శ్రీకాకుళం రోడ్డుకు చేరుకుంటుంది. అలాగే, ప్రతి శనివారం శ్రీకాకుళం రోడ్డు నుంచి బయల్దేరనున్న రైలు (07026) మరుసటి రోజు ఉదయాన్నే 6 గంటలకు చర్లపల్లికి చేరుకుంటుందని అధికారులు పేర్కొన్నారు. ఇరువైపులా నల్గొండ, మిర్యాలగూడ, నడికుడి, పిడుగురాళ్ల, సత్తెనపల్లి, గుంటూరు, విజయవాడ, ఏలూరు, తాడేపల్లిగూడెం, రాజమండ్రి, సామర్లకోట, అన్నవరం, తుని, యలమంచిలి, అనకాపల్లి, దువ్వాడ, కొత్తవలస, విజయనగరం, చీపురపల్లి స్టేషన్లలో ఈ రైళ్లు ఆగుతాయి. ఫస్ట్ ఏసీ, సెకండ్ ఏసీ, థర్డ్ ఏసీతో పాటు స్లీపర్, జనరల్ సెకండ్ క్లాస్ కోచ్‌లు అందుబాటులో ఉంటాయి.

## ఒంటిమిట్ట రామయ్యకు.. స్వర్ణ కిరీటాల సమర్పణ

అందచేశారు. ఆలయంలోని మూలమూరతులైన సీతా రామ లక్ష్మణుల కోసం రూ. 6.60 కోట్ల వ్యయంతో విలువైన రాళ్ళను పొదిగించి చేయించిన ఆ మూడు బంగారు కిరీటాల బరువు 7 కిలోగ్రాములని టీ టీ డి ప్రకటించింది. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం మూల మూర్థులకు అలంకరించారు.







# అమరావతిలో బీసీ స్టడీ సర్కిల్ ఏర్పాటు చేసి సివిల్స్‌కు శిక్షణ దృశ్యమాలిక




































డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా

తెలుగురాష్ట్రం దినపత్రిక

https://epaper.teluguraastram.com

శనివారం12 ఏప్రిల్ 2025





# నేటి నుండి అంబేద్కర్ స్మారక జర్నలిస్ట్స్ బీచ్ వాలీబాల్ టోర్నమెంట్

**ఉప్పలగుప్తం, ఏప్రిల్ 11(తెలుగురాష్ట్రం విలేకరి):**

ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్స్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 'డాక్టర్ బిఆర్ అంబేద్కర్ మెమోరియల్ జర్నలిస్ట్స్ బీచ్ వాలీబాల్ టోర్నమెంట్' ఏప్రిల్ 12, 13 తేదీలలో ఉప్పలగుప్తం మండలం ఎస్. యానాం బీచ్ లో నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్షులు ఓబులం ప్రసాద్, ప్రచార కార్యదర్శి తలారి నాగలింగ స్వామి తెలిపారు. శుక్రవారం నాడు ఎస్. యానాం బీచ్ లో టోర్నమెంట్ ఏర్పాట్లను వారు పరిశీలించారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్స్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వివిధ జిల్లాల్లో క్రికెట్, వాలిబాల్, బాడ్మింటన్, కబడ్డీ తదితర క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని, అందులో భాగంగా ఆంధ్రా గోవాగా ప్రసిద్ధిగాంచిన ఎస్. యానాంలో రెండు రోజుల పాటు బీచ్ వాలీబాల్ పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. 12వ తేదీ సాయంత్రం 4 గంటలకు అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు ఈ పోటీలను ప్రారంభిస్తారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 13 ఉమ్మడి జిల్లాల నుండి జట్లు పాల్గొంటాయని, తెలంగాణా నుండి కూడా ఒక టీం ఈ పోటీలకు వస్తున్నారని వారు తెలిపారు.

# సముద్రంలో వేట నిషేధం అమలు



**కాట్రేనికోన ఏప్రిల్ 11(తెలుగురాష్ట్రం విలేకరి):**

సముద్రంలో చేపల వేట నిషేధాన్ని మత్స్యకారులు తప్పని సరిగా పాటించాలని కాట్రేనికోన మత్స్యశాఖాధికారి సిహెచ్ గోపాల కృష్ణ అన్నారు,శుక్రవారం మండల పరిధిలోని వివిధ ప్రాంతాల్లో ఆయా గ్రామాల సిబ్బంది చేపల వేట నిషేధంపై,మత్స్యకారుల తోను,గ్రామ పెద్దలకు సమాచారం అందించినట్లు ఆయన తెలిపారు ఏప్రిల్ 15 నుంచి జూన్ 14 వరకు సముద్రంలో వేట చేయడం నిషేధమన్నారు.సముద్రంలో మత్స్య సంపద పెరిగేందుకు వేట నిషేధం అమలవుతుందన్నారు.వేట నిషేధం నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. సముద్ర జలాలలో చేపల వేట నిషేదం యొక్క ముఖ్య ఉద్దేశం వివిధ చేప,రొయ్య,పీత జాతుల సంతానోత్పత్తి కాలములో తల్లి చేప,రొయ్య మరియు పీతలను సంరక్షించడం,వాటి సంతతి పెరుగుదలను ప్రోత్సహించడం తద్వారా సముద్ర మత్స్య సంపదకు ఎంతో ఉపయోగకరమని గోపాలకృష్ణ సూచించారు,కాట్రేనికోన మండల పరిధిలోని బలుసుతిప్ప,పల్లం మొల్లేటిమోగ,కొత్తపాలెం,చిర్రయాణం, గచ్చకాయల పొర, నీళ్లరేవు,తదితర గ్రామలలో యజమానులకు,గ్రామ పెద్దలకు,మత్స్యకారులకు వేట నిషేదం గురించి ఆయా ప్రాంతాల్లో కరపత్రాల పంపిణీ చేసి అవగాహన చేశామన్నారు,ఈ కార్యక్రమంలో సిబ్బంది సురేష్,బాలయోగి, లోవరాజు,మినా కుమారి,కృపా జ్యోతి,సంగీత,రాజేశ్వరి, తదితరులున్నారు



# ఘనంగా మహాత్మా పూలే జయంతి

**ఐ.పోలవం, ఏప్రిల్ 11(తెలుగురాష్ట్రం విలేకరి):**

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఐ.పోలవరం మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో జ్యోతిరావు పూలే జయంతిని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం, ఐ.పోలవరం మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు సూర్యమోహన్ మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పలువురు మాట్లాడుతూ ఆదర్శప్రాయుడు పూలే, పూలే సేవలను కొనియాడారు. ఉపాధ్యాయులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# భూముల క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసుకోవచ్చు

## జాయింట్ కలెక్టర్ నిషాంతి

**అమలాపురం, ఏప్రిల్ 11(తెలుగురాష్ట్రం విలేకరి):**

భూముల క్రమబద్ధీకరణ పథకం - 2025 కింద గృహ, నివాస స్థలాలు, అభ్యంతరం లేని ప్రభుత్వ భూములకు ఈ ఏడాది డిసెంబర్ 31 లోపుగా దరఖాస్తు చేసుకుని హక్కులు పొందాలని అంబేద్కర్ కోనసీమ జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషా%శీ%తి గురువారం ఒక ప్రకటనలో సూచించారు. పెద్ద సంఖ్యలో కుటుంబాలు ప్రభుత్వ భూములను అనధికారికంగా ఆక్రమించుకుని నివాస గృహాలు నిర్మించుకున్నారని, ఎలాంటి అధీకృత పత్రాలు లేకపోవడంతో వారు నిత్యం తొలగింపు బెదిరింపులకు గురవుతున్నారన్నారు. ప్రజలు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో ఆక్రమణలు అభ్యంతరకరం కానందున క్రమబద్ధీకరణ, ఒక వైపు ప్రజల కష్టాలను తొలగిస్తుందన్నారు మరోవైపు, సంబంధిత ప్రాంతాలు గ్రామ పంచాయితీ కూడా ప్రణాళికాబద్ధమైన అభివృద్ధిని కలిగి ఉంటుందన్నారు. క్రమబద్ధీకరణకు సంబంధించిన ప్రాతినిధ్యాలను పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వం, నివాసగృహాల ద్వారా అభ్యంతరం లేని ఆక్రమణలను క్రమబద్ధీకరించడానికి వివిధ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. ప్రభుత్వం ఈ విషయాన్ని నిశితంగా పరిశీలించిన తర్వాత, నివాస యూనిట్ల ద్వారా అభ్యంతరం లేని ప్రభుత్వ భూమిపై అనధికారిక ఆక్రమణ స్థలాలు క్రమబద్ధీకరణ పథకం 2025ను జారీ చేసిందన్నారు. కావున అభ్యంతరాలు లేని ప్రభుత్వ భూముల్లో గృహాలు, నివాస స్థలాలు కలిగిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె ఆ ప్రకటనలో కోరారు.



# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే

## ఎమ్మెల్యే సత్యానందరావు



**కొత్తపేట ఏప్రిల్ 11(తెలుగురాష్ట్రం విలేకరి):**

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే అని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. పూలే జయంతిని పురస్కరించుకుని శుక్రవారం కొత్తపేట పంచాయితీ కార్యాలయ ఆవరణలోని ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే, టీడీపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బూసి జయలక్ష్మి, టీడీపీ మండల అధ్యక్షుడు కంఠంశెట్టి శ్రీనివాస్, బూసి భాస్కరరావు, మిద్దె ఆదినారాయణ, విళ్ళ మారుతీ, కముజు వెంకటేశ్వరరావు, దేవపాటి వెంకటేశ్వరరావు, తమ్మ సాయిప్రసాద్, కముజు శ్రీను తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముమ్మిడివరంలో మహాత్మా జ్యోతిభ పూలే 198వ జయంతి కార్యక్రమం



**ముమ్మిడివరం ఏప్రిల్ 11(తెలుగురాష్ట్రం విలేకరి):**

ముమ్మిడివరం నగర పంచాయతీ పోలమ్మ చెరువు గట్టున జై బుద్ధ పార్క్ నందు బుద్ధుని విగ్రహం వద్ద మహాత్మా జ్యోతిభ పూలే 198వ జయంతి కార్యక్రమం జరిగింది. వడ్డి నాగేశ్వర రావు న్యాయవాది అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక సి ఐ ఎం. మోహన్ కుమార్ విచేసి జ్యోతిభ పూలే చిత్రపటానికి పూల మాల అలంకరణ చేసినారు. ముందుగా బుద్ధుని విగ్రహం వద్ద జ్యోతి ప్రజ్వలన చేసినారు. వక్తలు మాట్లాడుతూ పూలే చేసిన సేవ దేశం గర్వించ దగిన సమానత్వానికినాంది అని, అలానే బ్రాహ్మణిజాన్ని, మూడ నమ్మకాలపై, అంటరానితనని పై అలుపెరుగని పోరాట%శీ% చేసిన వ్యక్తి అని తెలియజేసారు. అంబేద్కర్, పూలే, సావిత్రి భాయ్ పూలే ని, కబీర్ బుద్ధుని ఆదర్శంగా తీసుకొని రాజ్యాంగం లో సామాజిక న్యాయ సమసమాజం కొరకు ప్రాథమిక హక్కులు కల్పించి స్త్రీ పక్ష పతిగా ప్రపంచం గర్వించేందుకు రాజ్యాంగాన్ని రచించారు అని తెలియజేసినారు. పూలే ఆశయాలు ఆశించి వర్ధిల్లాలి అని నినాదించారు. ఈ కార్యక్రమంలో మాతా రమా భాయ్ అంబేద్కర్ మహిళా సంఘం అధ్యక్షురాలు పుణ్యమంత రజనీ, ఆర్ టి డి . కాశి బాబు జగజీవన రావు, బడుగు జేమ్స్ పాల్, పి వి చక్రవర్తి, కాశి సింహాద్రి వరియా, బొజ్జ బాలకృష్ణ, దోనిపాటి అంజనేయులు, గోడి భాస్కర రావు, పలివేల నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యానిధిలో ఘనంగా అంబేద్కర్ జయంతి..

**అమలాపురం ఏప్రిల్ 11(తెలుగురాష్ట్రం విలేకరి):**

అమలాపురం పట్టణంలోని స్థానిక విద్యానిధి పాఠశాలలోడా. బి. ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో ముందుగా పాఠశాల చైర్మన్ ఎ.బి.నాయుడు మరియు కరస్పాండెంట్ శ్యామల అంబేద్కర్, జ్యోతిరావు పూలె చిత్రపటాలకు పూలమాలలు వేసి అంబేద్కర్ జయంతి వేడుకలు ప్రారంభించారు. ముందుగా చైర్మన్ నాయుడు మాట్లాడుతూ మన భారతదేశంలో దేశంకోసం కృషి చేసిన గొప్ప వ్యక్తులు చాలామంది ఉన్నారని వారిలో అనాగారిన వర్గాల జీవితాలలో వెలుగు నింపి భారత రాజ్యాంగాన్ని రాసిన అంబేద్కర్ ను గుర్తు చేసుకోవడం మనం గర్వించదగ్గ విషయమని తెలియజేశారు. ఆయన పొందిన బిరుదులు, రాసిన రచనలు, ఆయన జీవిత విశేషాలను పిల్లలందరికీ వివరించి ఇటువంటి గొప్ప వ్యక్తులను స్ఫూర్తిదాయంగా తీసుకోవాలని తెలియజేశారు. పాఠశాల కరస్పాండెంట్ శ్యామల, స్కూలు ప్రిన్సిపల్స్ అంబేద్కర్ మరియు జ్యోతిరావు పూలే జీవిత విశేషాలను తెలియజేసి విద్యార్థులలో చైతన్యాన్ని రేకెత్తించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు అంబేద్కర్ వేషధారణలో అలరించారు. ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.







తెలుగురాష్ట్రం దినపత్రిక

జనరల్ న్యూస్

https://epaper.teluguraastram.com

అమలాపురం
ఏప్రిల్ 12,
శనివారం 2025







## జోరుగా హుషారుగా పరిగెత్తిన గుర్రాలు

**కాకినాడ ఏప్రిల్ 11 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**



సాధారణంగా ఎడ్ల పోటీలు, కోడిపందాలు వంటివి చూస్తుంటాం. కానీ అక్కడ నిర్వహించిన గుర్రం పందాలు అందరినీ ఆకట్టుకున్నాయి. జోరుగా,హుషారుగా గుర్రాలు పరిగెత్తాయి. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలో ఈ పోటీలు శుక్రవారం సందర్శకుల ఈలలు, కేరింతల మధ్య జరిగాయి. .. గొల్లప్రోలు మండలం చేబ్రోలులో రాష్ట్ర స్థాయి గుర్రాల పరుగు ప్రదర్శన పోటీలు నిర్వహించారు. చేబ్రోలు జాతీయ రహదారిలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నివాసం వద్ద ఉన్న రోడ్ లో సీతారామస్వామి ఆలయ కమిటీ , జనసేన పార్టీ నాయకులు ఓరుగంటి పెదకాపుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలకు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి గుర్రాలను తీసుకు వచ్చారు. ఈ సందర్భంగా ఓరుగంటి పెదకాపు మాట్లాడుతూ ఉభయగోదావరి జిల్లాలలోని చేబ్రోలులో తొలిసారి జరుగుతున్న పోటీలు కావడంతో భారీ ఏర్పాట్లు చేసామన్నారు. పలు రాష్ట్రాల నుండి, అలాగే రాష్ట్రంలోని పలు జిల్లాల నుండి సుమారు 80 గుర్రాలను ప్రదర్శన, పందాలకు తీసుకువచ్చారు.
పోటీల్లో తొలి పది స్థానాలు సాధించిన గుర్రాలకు పురస్కారాలు ప్రధాన చేస్తున్నామన్నారు.
ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు జరక్కుండా పోలీస్ శాఖ ఏర్పాట్లు చేసింది. ఈ పందాలు వీక్షించడానికి వచ్చిన ప్రజలకు మంచినీటి సదుపాయం, కుర్చీలు టెంట్లు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఓరుగంటి వినయ్, పెద్దింటి శివ, వైస్ జడ్పీటీసీ జడ్పిటిసి బుర్రా అనుబాబు, చల్లా లక్ష్మి,మదేపల్లి శ్రీను,సిద్ద దొరబాబు,దొడపాటల బాబులు,జ్యోతుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఏలూరును పారిశ్రామికంగా అభివృద్ధి చేయడానికి సహకరించండి.


### ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తి.

**ఏలూరు ఏప్రిల్ 11 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**



ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయడానికి సహకరించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. ఏలూరు జిల్లా ఆగిరిపల్లిలో జీరో పావర్టీ-పీ4 ప్రారంభోత్సవ ప్రజావేదిక కార్యక్రమంలో ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో పరిశ్రమలు నెలకొల్పేందుకు అవసరమైన అన్ని వనరులు అందుబాటులో ఉన్నాయని, భూముల ధర ఎక్కువగా ఉండటం వల్ల పారిశ్రామిక వేత్తలు ముందుకు రావడం లేదని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లారు. పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన భూములను కేటాయించేందుకు ప్రభుత్వం సహకరించాలని ఎంపీ మహేష్ కుమార్ కోరారు. పరిశ్రమలు ఏర్పాటు చేయడం ద్వారా యువతకు స్థానికంగానే ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి అవకాశం ఉందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. అలాగే సాగు, తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ విన్నవించారు. "ఎక్కడో వ్యాపారం చేసుకుంటున్న మా నాన్న పుట్టా సుధాకర్ యాదవ్ గారిని టీటీడీ చైర్మన్ చేసిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికే దక్కుతుంది, బీసీ సామాజిక వర్గానికి చెందిన మా నాన్న సుధాకర్ యాదవ్ గారిని టీటీడీ చైర్మన్ చేయడం అంటే ఆషామాషీ కాదని, బీసీలను రాజకీయంగా పైకి తీసుకురావాలనే సదుద్దేశంతోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు అవకాశం కల్పించారు. అలాగే కడప జిల్లాలో మూడుసార్లు అసెంబ్లీ టికెట్టు ఇచ్చి సుధాకర్ యాదవ్ గారిని ఎమ్మెల్యేను చేశారు. బీసీ సామాజిక వర్గానికి చెందిన నన్ను ఎక్కడి నుంచో తీసుకొచ్చి ఏలూరు ఎంపీగా పోటీ చేయించి గెలిపించారు. మంచి మంచి కార్యక్రమాలు మా అందరితో ముందుండి నారా చంద్రబాబు నాయుడు గారు చేయిస్తున్నారని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారిని ఆదర్శంగా తీసుకున్న యువనేత నారా లోకేష్ రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 9 నెలల వ్యవధిలోనే నాలుగు లక్షల కోట్లు పెట్టుబడులు పెట్టే పరిశ్రమలు రాష్ట్రాన్ని తీసుకొచ్చారని ఎంపీ మహేష్ కుమార్ పేర్కొన్నారు. రాష్ట్రంలో ఒకవైపు అభివృద్ధి, మరోవైపు సంక్షేమం అమలు జరుగుతున్నాయి అంటే ఎన్డీఏ కూటమిలో ఒక్క ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే సాధ్యపడిందని ఎంపీ మహేష్ కుమార్ తెలిపారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ఎంపీ మహేష్ కుమార్ స్పష్టం చేశారు. అలాగే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు గతంలో టన్ను 13 వేలు ఉన్న పామాయిల్ ధర ఈ రోజు 21 వేలకు గిట్టుబాటు ధర తీసుకువచ్చామని ఎంపీ మహేష్ కుమార్ వెల్లడించారు.

## అరోమస్ కిచెన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే అంజిబాబు



**భీమవరం, ఏప్రిల్ 11 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

భీమవరం జెపి రోడ్డులోని అడ్డ వంతెన దగ్గర అరోమస్ కిచెన్ ను రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) ప్రారంభించారు. రుచికరమైన వంటకాలు అందించడంలో భీమవరం ఎప్పుడు ముందు ఉంటుందని, నూతన వ్యాపారస్తులు వినియోగదారులకు రుచికరమైన వంటకాలు అందించాలని అన్నారు. నిర్వాహకులు అంబటి అజయ్, అంబటి వినయ్, కొల్ల శ్రీను, కొల్ల సతీష్ మాట్లాడుతూ అన్ని రకాల వెజ్ అండ్ నాన్ వెజ్ బిర్యానిలు, స్టాటర్స్ మా కిచెన్స్ లో లభిస్తాయని అన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోళ్ల నాగేశ్వరరావు, జనసేన నాయకులు వబిలిశెట్టి రామకృష్ణ, కారుమూరి సత్యనారాయణ మూర్తి, పెద్దిపోయిన శ్రీను, ఆకుల శివ, ఆరేపల్లి సాయిరాం, ధర్మ సింగ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవారి కళ్యాణ బ్రహ్మోత్సవాలకు పందిరి రాట



**భీమవరం, ఏప్రిల్ 11 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

భీమవరం హౌసింగ్ బోర్డు కాలనీలో శ్రీపద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి వారి 14వ వార్షిక కళ్యాణ బ్రహ్మోత్సవాలకు పందిరి రాట వేశారు. ఆలయ అర్చకులు శ్రీనివాసాచార్యులు పూజ కార్యక్రమాలను చేపట్టగా మందిర అధ్యక్షులు కంతేటి వెంకటరాజు సభ్యులు పందిరి రాట వేశారు. ఈనెల 21 నుంచి 28వ తేదీ వరకు 8 రోజులపాటు స్వామి వారి కళ్యాణ బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తామని, భక్తులందరూ పాల్గొనాలని స్వామివారిని దర్శించుకోవాలని కోరారు. కుక్కల బాల, సరిపీడకల రామారావు, జానపాటి మధు, అల్లూరి బంగార్రాజు, కడలి వెంకటేశ్వరరావు, చల్లగండ్ల సత్యనారాయణ, అల్లం రమేష్, మామిడి శెట్టి జయ్ కుమార్, మట్టానళిని మోహన్, కడలి ఫణి కుమార్, ఉద్దగిరి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు .



### జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన

## ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

### ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడి.

**ఏలూరు ఏప్రిల్ 11 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఏప్రిల్ 11, ఏలూరు,(గోదావరి ప్రతినిధి): తన పుట్టినరోజు సందర్భంగా సామాజిక మాధ్యమాల ద్వారా, నేరుగా ఫోన్ చేసి, ఇతరత్రా మార్గాల్లో శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాలు, మండల, నియోజకవర్గ కేంద్రాల్లో ఎమ్మెల్యేలు, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తన పుట్టినరోజు వేడుకలు నిర్వహించడంతో పాటు సామాజిక సేవ కార్యక్రమాలను విరివిగా చేపట్టడం తనకు ఎంతో సంతోషం కలిగించిందని ఎంపీ మహేష్ కుమార్ తెలిపారు. ముఖ్యమైన కార్యక్రమం ఉండటం వల్ల తన జన్మదినం సందర్భంగా పార్లమెంటు నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో లేనని, వచ్చే ఏడాది తన పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించుకుందామని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్పష్టం చేశారు. ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గంలో ప్రతి ఒక్కరూ తనను ఒక బిడ్డగా, అన్నగా, తమ్ముడిగా ఆదరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి, ఆశీస్సులు అందించడాన్ని జీవితంలో మరిచిపోలేనని, ప్రతి ఒక్కరికి పేరు పేరునా ఏలూరు ఎంపీ మహేష్ కుమార్ మరోసారి ధన్యవాదాలు తెలిపారు.

## పూలేకు బిసి, ఓబీసీ ఉద్యోగుల నివాళి




**పాలకొల్లు ఏప్రిల్ 11 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ప్రముఖ సంఘ సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా పశ్చిమ గోదావరి జిల్లా బిసి మరియు ఓబీసీ ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. పాలకొల్లు గాంధీ బొమ్మల సెంటర్లో పూలే విగ్రహానికి సంఘం నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఈ సందర్భంగా మాట్లాడుతూ అట్టడుగున ఉన్న బలహీన వర్గాల అభ్యున్నతి కోసం తన జీవితాన్ని అంకితం చేసిన గొప్ప సంఘ సంస్కర్త పూలే అని కొనియాడారు. బిసి, ఓబిసి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వీరవల్లి రమేష్, జిల్లా సంఘం ప్రధాన కార్యదర్శి వారధి వెంకట రమణారావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిపక్షాలకు కుటుంబ ప్రయోజనాలే ముఖ్యం: ప్రధాని



వారణాసి: ప్రధాని నరేంద్ర మోదీ ప్రతిపక్షాలపై విరుచుకుపడ్డారు. ప్రతిపక్ష పార్టీలు అధికార కాంక్షతో కుటుంబ ప్రయోజనాలపై మాత్రమే దృష్టి సారిస్తున్నాయని విమర్శించారు. కానీ తమ పార్టీ ఎటువంటి పదవీ కాంక్ష లేకుండా సమ్మిళిత అభివృద్ధి ఇతివృత్తంగా ముందుకుసాగుతోందని అన్నారు. ఎన్డీఏ కూటమి నేతలంతా ప్రతి ఒక్క పౌరుడి అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నారని పేర్కొన్నారు. పూలే దంపతులను ఆదర్శంగా తీసుకొని తాము మహిళల విద్య, అభివృద్ధికి కృషి చేస్తున్నామని అన్నారు. ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో **రూ.3,880 కోట్ల విలువైన 44 ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన ప్రధాని అక్కడి వారినుద్దేశించి ప్రసంగించారు.**

ప్రతిపక్షాలు 'పరివార్ కా సాథ్ పరివార్ కా వికాస్' (కుటుంబంతో కలిసి.. కుటుంబం కోసం) అనే విధానాన్ని అనుసరిస్తాయని ప్రధాని పేర్కొన్నారు. కానీ దానికి విరుద్ధంగా తామెప్పుడూ 'సబ్‌కా సాథ్..సబ్‌కా వికాస్' (అందరితో కలిసి..అందరి కోసం) నినాదంతో ముందుకువెళ్తామన్నారు. ప్రస్తుతం ప్రారంభించిన ప్రాజెక్టుల్లో కూడా గ్రామీణాభివృద్ధికి పెద్దపీట వేశామని అన్నారు. వాటిలో 130 తాగునీటి ప్రాజెక్టులు, నాలుగు గ్రామీణ రోడ్లు, 100 కొత్త అంగన్‌వాడీ కేంద్రాలు, 356 గ్రంథాలయాలు, పాలిటెక్నిక్ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉన్నాయని ప్రధాని తెలిపారు.

గతంలో పూర్వాంచల్‌లో ఆరోగ్య సౌకర్యాలు తక్కువగా ఉండేవని, కానీ నేడు కాశీ పూర్వాంచల్‌కు ఆరోగ్య రాజధానిగా మారుతోందని ప్రధాని అన్నారు. భారత్ అభివృద్ధి, వారసత్వం అనే రెండింటితో ముందుకువెళ్తోందని పేర్కొన్నారు. 2036లో నిర్వహించనున్న ఒలింపిక్స్‌కు భారత్ ఆతిథ్యం ఇవ్వాలని అనుకుంటుందని.. అందుకు అనుమతి తీసుకోవడానికి అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. తన సొంత నియోజకవర్గమైన కాశీ ఎప్పటికీ తనదేనని.. తాను కాశీకి చెందినవాడినని మోదీ పేర్కొన్నారు.

## మన రహదారులను అమెరికా రోడ్ల కంటే

# సుందరంగా తీర్చిదిద్దుతా

### నితిన్ గడ్కరీ



**ఢిల్లీ : మన దేశంలో రహదారులను అమెరికా రోడ్ల కంటే సుందరంగా తీర్చిదిద్దుతానని కేంద్ర రోడ్డు రవాణా రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ పేర్కొన్నారు. "అమెరికా ధనిక దేశం కాబట్టి అక్కడి రోడ్లు బాగా ఉండటం కాదు... అమెరికా రోడ్లు బాగున్నందున అది ధనిక దేశం అయ్యింది" అని ఓ సందర్భంలో జాన్ ఎఫ్ కెన్నడీ వ్యాఖ్యానించినట్లు ఆయన పేర్కొన్నారు. రాబోయే రెండేళ్లలో దేశంలోని అన్ని జాతీయ రహదారులు అమెరికా కంటే అద్భుతంగా ఉంటాయని హామీ ఇచ్చారు. కేవలం హామీలు ఇవ్వడమే కాదు వాటిని నెరవేర్చి తీరుతానని పేర్కొన్నారు. కేంద్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత జాతీయ రహదారుల బాధ్యతను తనకు అప్పగించారని ఆయన అన్నారు. గత 11 ఏళ్లలో దేశవ్యాప్తంగా అనేక రోడ్లు, ఫ్లైఓవర్లు వంతెనలు నిర్మించామని అన్నారు.**

గత ప్రభుత్వ పాలనలో భారతదేశ రోడ్లపై గుంతలే ఎక్కువగా ఉంటాయని విదేశీయులు ఎగతాళి చేసేవారని మంత్రి అన్నారు. తాము అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రహదారులను సుందరంగా తీర్చిదిద్దడానికి పలు చర్యలు చేపడుతున్నామన్నారు. రాబోయే రోజుల్లో.. రోడ్డు కనెక్టివిటీ పరంగా భారత్ ప్రపంచంలోనే అత్యుత్తమ దేశంగా మారుతుందని పేర్కొన్నారు. నీరు, విద్యుత్, రవాణా, కమ్యూనికేషన్ ఉన్నచోట పరిశ్రమలు, వ్యాపారాలు పెరుగుతాయని.. దీనివల్ల ప్రజల జీవితాలు కూడా మారుతాయని అన్నారు.

#### మధ్యప్రదేశ్ వేగంగా అభివృద్ధి చెందుతోంది

మధ్యప్రదేశ్ వేగంగా అభివృద్ధి చెందుతోందని నితిన్ గడ్కరీ అన్నారు. పరిశ్రమలు, వ్యాపారాలు ఎక్కడ అభివృద్ధి చెందుతాయో, అక్కడ ఉపాధి అవకాశాలు పెరుగుతాయని.. ఉపాధి ఉన్న చోట పేదరికం, ఆకలి, నిరుద్యోగం మనుగడ సాగించవని పేర్కొన్నారు. రాష్ట్రంలోని జాతీయ రహదారి నెట్‌వర్క్‌ను రెండేళ్లలో విదేశాలలోని రోడ్ల కంటే మెరుగ్గా మారుస్తామని అక్కడి ప్రజలకు హామీ ఇచ్చారు. ఇందులోభాగంగా చేపట్టిన రూ.3 లక్షల కోట్ల మౌలిక సదుపాయాల అభివృద్ధి ప్రాజెక్టులు ఏడాదిలోపు పూర్తవుతాయని తెలిపారు. రాష్ట్రంలోని థార్ ప్రాంతంలో రూ.5,800 కోట్ల విలువైన.. 10 జాతీయ రహదారి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసిన మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు.

## వెనక్కి తగ్గని చైనా.. అమెరికాపై సుంకాలు

# 125 శాతానికి పెంపు



**చైనా : అమెరికా, చైనాల మధ్య వాణిజ్యపరమైన ఉద్రిక్తతలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. అగ్రరాజ్య అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బెదిరింపులను డ్రాగన్ ఏమాత్రం ఖాతరు చేయడం లేదు. చైనా ఉత్పత్తులపై టారిఫ్‌లను యూఎస్ 145 శాతానికి పెంచితే.. డ్రాగన్ నుంచి అదే రియాక్షన్ వచ్చింది. అమెరికా ఉత్పత్తులపై సుంకాలను చైనా 125 శాతానికి పెంచింది.**

చైనాపై విధించిన సుంకాలను మొత్తంగా లెక్కిస్తే 145శాతంగా ఉంటాయని గురువారం శ్వేతసౌధం కార్యనిర్వాహక ఉత్తర్వు వెల్లడించింది. ఈ నేపథ్యంలో తాము విధించిన 84 శాతం సుంకాలను 125 శాతానికి పెంచుతూ తాజాగా చైనా ప్రకటించింది. శనివారం నుంచి ఇవి అమల్లోకి వస్తాయని ఆర్థిక మంత్రిత్వ శాఖ వెల్లడించింది. దీనిని ఒక నంబర్ గేమ్‌గా అభివర్ణించిన మంత్రిత్వ శాఖ.. ఆర్థికంగా ఎలాంటి ప్రభావం ఉండదని వ్యాఖ్యానించింది. ఈ తతంగమంతా ఆచరణాత్మక ప్రాముఖ్యత లేనిదని, దీర్ఘకాలంలో రెండు దేశాలపైనా ప్రతికూల ప్రభావాన్ని చూపుతుందని చెప్పింది. చైనా వస్తువులపై విధించిన పరస్పర సుంకాలను తొలగించే దిశగా అమెరికా నిర్ణయం తీసుకోవాలని కోరింది.

ఇకనుంచి యూఎస్ వేసే టారిఫ్‌లను తాము పట్టించుకోబోమని స్పష్టం చేసింది. వాషింగ్టన్ సుంకాలపై బీజింగ్ ప్రపంచ వాణిజ్య సంస్థలో దావా వేయనున్నట్లు స్థానిక మీడియా వెల్లడించింది. అమెరికా విధించిన సుంకాలపై చైనా ప్రజల్లో ఆందోళనలు నెలకొన్నాయి. అమెరికాకు తమ ఉత్పత్తులను ఎగుమతి చేసే కంపెనీలు ఉద్యోగులకు లేఆఫ్‌లు ప్రకటిస్తున్నాయని సోషల్ మీడియాలో పోస్టులు వెల్లువెత్తుతున్నాయి. సుంకాలపై అమెరికాతో తీవ్రంగా తలపడుతున్న చైనా కాస్త వెనక్కి తగ్గిన సంగతి తెలిసిందే. బెదిరింపులకు తలొగ్గబోమంటూనే చర్చలకు సిద్ధమని ప్రకటించింది. అమెరికా సుంకాల యుద్ధమే చేయాలనుకుంటే.. తుదివరకూ తామూ పోరాడతామని చైనా వాణిజ్యశాఖ అధికార ప్రతినిధి యాంగ్‌కియాన్ పేర్కొన్నారు. 'చైనాతో డీల్ చేయాలంటే.. ఒత్తిళ్లు, బెదిరింపులు, బ్లాక్‌మెయిళ్లు సరైన మార్గం కాదు. రెండు దేశాలు కలిసి కూర్చుని విభేదాల పరిష్కారానికి కృషి చేస్తాయని ఆశిస్తున్నాం. పరస్పర గౌరవం అనే సిద్ధాంతాల ఆధారంగా చర్చలు జరగాలి' అని యాంగ్‌కియాన్ అన్నారు.

#### ట్రంప్ టారిఫ్‌ల వేళ.. జిన్‌పింగ్ ఫస్ట్ రియాక్షన్

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చైనాపై టారిఫ్‌ల మోత మోగిస్తున్నారు. ఈనేపథ్యంలో చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ తొలిసారి స్పందించినట్లు డ్రాగన్ ప్రభుత్వ మీడియా సంస్థ జిన్హువా పేర్కొంది. అమెరికా విధించిన 145 శాతం సుంకాలను ఏకపక్ష బెదిరింపుగా జిన్‌పింగ్ అభివర్ణించారు. బెదిరింపులను ప్రతిఘటించడానికి ఐరోపా యూనియన్ తమతో కలిసిరావాలని పిలుపునిచ్చారు. చైనా, యూరప్ తమ అంతర్జాతీయ బాధ్యతలను నెరవేర్చాల్సి ఉందన్నారు. అప్పుడే తమ సొంత చట్టబద్ధ హక్కులు, ప్రయోజనాలను కాపాడుకోవడానికి వీలవుతుందన్నారు. అంతేగాకుండా అంతర్జాతీయ పారదర్శకత, న్యాయాన్ని కాపాడొచ్చని చెప్పారు. బీజింగ్‌లో స్పెయిన్ ప్రధాని పెడ్రో సాంచెజ్‌తో భేటీ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేశారు.

## వారణాసి అత్యాచార ఘటనపై మోదీ ఆరా

**వారణాసి : ఉత్తర్‌ప్రదేశ్‌లోని వారణాసిలో చోటుచేసుకున్న దారుణ సామూహిక అత్యాచార ఘటన దిగ్భ్రాంతికి గురిచేసింది. 6 రోజుల్లో 23 మంది వ్యక్తులు.. 19 ఏళ్ల యువతిపై అత్యాచారానికి పాల్పడిన అమానవీయ ఘటన ఇటీవల వెలుగుచూసిన సంగతి తెలిసిందే. ఇది ప్రధాని మోదీ దృష్టికి చేరడంతో ఆయన ఆరా తీశారు. శుక్రవారం వారణాసి కలెక్టర్, పోలీసు ఉన్నతాధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.**

మోదీ ఈ రోజు వారణాసిలో పర్యటించారు. ఉదయం అక్కడ ల్యాండ్ కాగానే ఇటీవల జరిగిన అత్యాచార ఘటన గురించి జిల్లా మేజిస్ట్రేట్, పోలీస్ కమిషనర్, డివిజినల్ కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. మార్చి 29వ తేదీన బాధిత యువతి కొంతమంది స్నేహితులతో కలిసి బయటకు వెళ్లింది. ఆమె తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబసభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దాంతో సామూహిక అత్యాచారం గురించి వెలుగులోకి వచ్చింది. పోలీసులకు ఆ యువతి వెల్లడించిన వివరాల ప్రకారం.. కొందరు యువకులు తనను పలు హోటళ్లకు, హుక్కా బార్లకు తిప్పుతూ అత్యాచారానికి పాల్పడ్డారని చెప్పింది. దర్యాప్తు జరిపిన పోలీసులు తొమ్మిది మందిని అరెస్టు చేశారు. కోర్టు వారిని జ్యుడీషియల్ కస్టడీకి పంపింది. కాగా వారణాసి పర్యటనలో భాగంగా జరిగిన బహిరంగ సభలో మోదీ పాల్గొన్నారు. 70 ఏళ్లు దాటిన ముగ్గురు లబ్ధిదారులకు ఆయుష్మాన్ కార్డులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.."కాశీ నాది..నేను కాశీకి చెందినవాడిని" అని కార్యకర్తలను ఉద్దేశించి అన్నారు. వారణాసి మోదీ సొంత నియోజకవర్గం. 2014 నుంచి ఇప్పటివరకు మూడుసార్లు అక్కడి నుంచి విజయం సాధించారు.

# 150 బిలియన్ డాలర్లు తగ్గించగలం

## మాట మార్చిన మస్క్



**అమెరికా : అమెరికా వృధా వ్యయాలను దాదాపు ట్రిలియన్ నుంచి రెండు ట్రిలియన్ల డాలర్ల వరకు తగ్గిస్తానని తొలుత చెప్పిన డోజ్ (డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియెన్సీ) అధినేత ఇప్పుడు మాట మార్చారు. తాము 150 బిలియన్ డాలర్లు మాత్రమే వ్యయాలను తగ్గించగలమని పేర్కొన్నారు. శ్వేత సౌధంలో మీడియా సమక్షంలో జరిగిన ట్రంప్ కార్యవర్గ సమావేశంలో మస్క్ ఈ విషయాన్ని వెల్లడించారు.**

"నేను 2026 ఆర్థిక సంవత్సరంలో 150 బిలియన్ డాలర్ల మేరకు ప్రభుత్వ వ్యయాన్ని తగ్గించగలనని అంచనా వేస్తున్నా. ఈ వ్యయ నియంత్రణల ఫలితంగా అమెరికా ప్రజలకు మరిన్ని సౌకర్యాలను కల్పిస్తాయి" అని వెల్లడించారు. ఈసందర్భంగా ట్రంప్ స్పందిస్తూ.. మస్క్ నేతృత్వంలోని డోజ్ బృందం పనితీరు అద్భుతంగా ఉందని పేర్కొన్నారు. దీంతోపాటు మస్క్‌ను సుదీర్ఘకాలం ఆ పదవిలో కొనసాగి భారీగా వ్యయనియంత్రణ సంస్కరణలు తీసుకురావాలని కోరారు.

అమెరికా అధ్యక్షుడికి సలహాదారుగా చేరిన నాటినుంచి మస్క్ ప్రభుత్వ వ్యయాలను చాలా వేగంగా తగ్గించారు. గతంలో ఓ సందర్భంలో మాట్లాడుతూ డోజ్ ఏజెన్సీ దాదాపు ట్రిలియన్ డాలర్ల వరకు వృథా వ్యయాలను కట్టడి చేస్తుందని అంచనా వేశారు. ఇక ప్రత్యేక ప్రభుత్వ ఉద్యోగి హోదాలో మస్క్ పదవీకాలం వచ్చే నెలతో ముగియనుంది. ఈక్రమంలో ఆయన కంపెనీలు ప్రభుత్వం నుంచి భారీ కాంట్రాక్టులు పొందినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. ఇప్పటికే అమెరికా ట్రెజరీ డిపార్ట్‌మెంట్‌లో జోక్యం చేసుకొన్న మస్క్ బృందం అత్యంత కీలకమైన డేటాను యాక్సెస్ చేసినట్లు విమర్శలొచ్చాయి.

# 3డీ సాంకేతిక మాయ..

## 6 గంటల్లో రైల్వేస్టేషన్ కట్టేశారు!



**జపాన్ : ప్రపంచంలోనే మొట్టమొదటిసారిగా 3డీ సాంకేతికతతో జపాన్‌కు చెందిన ఓ కంపెనీ 6 గంటల్లో రైల్వేస్టేషన్‌ను నిర్మించింది. అంతర్జాతీయ మీడియా వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం.. సెరెండిక్స్ అనే ఓ నిర్మాణసంస్థ 3D-ప్రింటెడ్ భాగాలను ఉపయోగించి జపాన్‌లో హట్సుషిమాలో 6 గంటల్లోనే రైల్వేస్టేషన్‌ను నిర్మించింది. రాత్రి చివరి రైలు వెళ్లిపోయి ఉదయం తొలి రైలు వచ్చే సమయం కల్లా ఈ నిర్మాణం పూర్తయినట్లు అధికారులు పేర్కొన్నారు. ప్రపంచంలో ఈ ఘనత సాధించిన తొలి సంస్థగా సెరెండిక్స్ నిర్మాణ కంపెనీ నిలిచింది.**

వెస్ట్ జపాన్ రైల్వే కంపెనీ ప్రకారం.. అరిడాలో ఉన్న రైల్వేస్టేషన్‌లో గంటకు మూడుసార్లు రైళ్లు ఆగుతాయి. 24 గంటలు అనేక రైళ్లు ప్రజలకు అందుబాటులో ఉంటాయి. ఈ స్టేషన్ విస్తీర్ణం తక్కువగా ఉండడంతో 100 చదరపు అడుగుల కంటే కొంచెం ఎక్కువ విస్తీర్ణంలో ప్రస్తుత స్టేషన్‌ను నిర్మించారు. చివరి రైలు రాత్రి 11:57 గంటలకు స్టేషన్ నుంచి బయలుదేరిన తర్వాత, నిర్మాణ కార్మికులు 3D- ప్రింటెడ్ భాగాలను స్టేషన్ రూపంలో ఏర్పాటుచేశారు. క్రేన్ సహాయంతో ఆ నిర్మాణాన్ని ఎత్తి పాత స్టేషన్ సమీపంలో ఉంచారు. దీంతో ఉదయం 5:45 గంటలకు మొదటి రైలు రాకముందే కొత్త నిర్మాణం సిద్ధమైంది. అయితే రైల్వేస్టేషన్ భవనం నిర్మించి.. తాత్కాలికంగా అందుబాటులోకి తెచ్చినప్పటికీ.. ఇంకా కొంత ఇంటీరియర్ పనితో పాటు టికెట్ యంత్రాలు మొదలైన పరికరాలు ఏర్పాటు చేయాల్సి ఉందని అధికారులు పేర్కొన్నారు. అన్ని సౌకర్యాలు ఏర్పాటుచేసిన అనంతరం ఈ నూతన భవనం జులైలో పూర్తిస్థాయిలో ప్రజలకు అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ఇటువంటి 3డీ నిర్మాణాల వల్ల సమయం, డబ్బు ఆదా అవుతుందని.. జపాన్‌లో కార్మిక కొరత అధికంగా ఉన్న పరిస్థితుల్లో ఈ సాంకేతికత బాగా ఉపయోగపడతాయని అన్నారు.

# మ్యాచ్ తర్వాత స్టార్ క్రికెటర్ల మధ్య గొడవ!

## వీడియో తీస్తున్న కెమెరామెన్‌ను కూడా..

**పంజాబ్ కింగ్స్, చెన్నై సూపర్ కింగ్స్ మధ్య ఐపీఎల్ 2025 మ్యాచ్ తర్వాత, శ్రేయస్ అయ్యర్, ఖలీల్ అహ్మద్ మధ్య వాగ్వాదం జరిగింది. ఖలీల్ అహ్మద్ శ్రేయస్ అయ్యర్ ను బౌల్డ్ చేసిన తర్వాత చేసిన సెలబ్రేషన్ కారణంగా ఈ గొడవ జరిగింది. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ఇప్పుడు వెలుగులోకి వచ్చింది.**



ఐపీఎల్ 2025లో భాగంగా ఈ నెల 8వ తేదీనా ముల్లాన్ పూర్ వేదికగా పంజాబ్ కింగ్స్‌తో చెన్నై సూపర్ కింగ్స్ పోటీ పడింది. ఈ కింగ్స్ పోరులో పంజాబ్ విజయం సాధించింది. అయితే.. ఈ మ్యాచ్ తర్వాత పంజాబ్ కింగ్స్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్, చెన్నై సూపర్ కింగ్స్ బౌలర్ ఖలీల్ అహ్మద్ మధ్య వాగ్వాదం జరిగినట్లు తెలుస్తోంది. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గొడవ పడితే మ్యాచ్ తర్వాత గొడవ పడాలి కానీ, మ్యాచ్ అయిపోయిన తర్వాత ఈ ఇద్దరి మధ్య గొడవ ఎందుకు జరిగిందని ఆలోచిస్తున్నారా? అందుకు కారణం మ్యాచ్‌లో జరిగిన ఓ సంఘటనే.

ఈ మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ బ్యాటింగ్ చేస్తున్న క్రమంలో ఖలీల్ అహ్మద్ తన మూడో ఓవర్ నాలుగో బంతికి శ్రేయస్ అయ్యర్‌ను క్లీన్ బౌల్డ్ చేశాడు. ఆరంభంలోనే పంజాబ్ రెండో వికెట్ కోల్పోవడం, అందులోనా పంజాబ్ కెప్టెన్, సూపర్ ఫామ్‌లో ఉన్న శ్రేయస్ అవుట్ కావడంతో ఖలీల్ అహ్మద్ తనదైన శైలిలో సెలబ్రేట్ చేసుకున్నాడు. అయితే అదే ఓవర్‌లో రెండో బంతికి అయ్యర్ సూపర్ సిక్స్ కొట్టడం, తన బౌలింగ్‌లో సిక్స్ కొట్టిన అయ్యర్‌ను వెంటనే క్లీన్ బౌల్డ్ చేశాననే గర్వం ఖలీల్‌లో కాస్త కనిపించింది. అలాగే అవుట్ చేశాకా.. అయ్యర్ వైపు చూస్తూ ఖలీల్ సెలబ్రేట్ చేసుకున్నాడు. ఇదే విషయంపై అయ్యర్ మ్యాచ్ అయిపోయిన తర్వాత ఖలీల్‌ను అడిగినట్లు తెలుస్తోంది.

అంత ఓవర్ అగ్రెసివ్‌గా నావైపు చూస్తూ.. సెలబ్రేట్ చేసుకోవాల్సిన అవసరం ఏంటని ఖలీల్‌ను క్వశ్చన్ చేయడంతో ఖలీల్ కూడా అంతే అగ్రెసివ్‌గా రియాక్ట్ అవుతున్నట్లు వీడియోలో కనిపిస్తోంది. ఈ సీన్స్ సెల్‌ఫోన్‌లో షూట్ చేస్తున్న క్రికెట్ అభిమానులు గొడవ పడొద్దు అంటూ క్రికెటర్లను కోరుతుండటం కూడా వినిపిస్తోంది. అయితే.. అయ్యర్, ఖలీల్ అహ్మద్ మధ్య జరుగుతున్న ఈ హీటెడ్ సంభాషణను ఓ కెమెరామెన్ షూట్ చేస్తుంటే.. అయ్యర్, ఖలీల్ ఇద్దరూ అతన్ని వారించడం కూడా వీడియోలో చూడొచ్చు. ఇలా ఈ ఇద్దరు ఆటగాళ్లు మ్యాచ్ తర్వాత కాస్త గరం గరంగానే మాట్లాడుకున్నారు. కానీ, కొద్ది సేపటి తర్వాత ఇద్దరు ఆటగాళ్లు నవ్వుకుంటూ మాట్లాడుకున్నారు.

# కెప్టెన్ల మీటింగ్ కి డుమ్మా కొట్టిన డేవిడ్ భాయ్..

## కానీ ఏంచేసాడో తెలిస్తే సలాం కొడుతారు!

**2025 ప్రారంభానికి ముందు నిర్వహించిన అధికారిక కెప్టెన్ల సమావేశంలో డేవిడ్ వార్నర్ గైర్హాజరుకావడం చాలామంది అభిమానులకు ఆశ్చర్యాన్ని కలిగించింది. కరాచీ కింగ్స్‌కు కొత్తగా కెప్టెన్‌గా నియమితుడైన ఆస్ట్రేలియన్ స్టార్ క్రికెటర్ వార్నర్, పాకిస్తాన్ సూపర్ లీగ్ మూడవ విడత ప్రారంభానికి ముందు జరిగే మీడియా సమావేశానికి హాజరు కావాల్సి ఉండగా, అతను దాన్ని స్కిప్ చేశాడు. బాబర్ అజామ్, షాహీన్ అఫ్రిది, మహ్మద్ రిజ్వాన్ వంటి స్టార్ కెప్టెన్లతోపాటు వార్నర్ కూడా ఉంటాడని అభిమానులు ఆశించగా, అతను కనపడకపోవడం చర్చనీయాంశంగా మారింది. అయితే, ఈ గైర్హాజరీకి కారణం ఏదైనా ఆరోగ్య సంబంధం కాదు, ఆలస్యం కాదు, అది పూర్తిగా భావించే స్థాయి నిర్ణయమే అని తెలిసింది.**




వాస్తవానికి, వార్నర్ మీడియా సమావేశానికి హాజరు కాకుండా, తన జట్టు ఇంట్రా-స్క్వాడ్ ప్రాక్టీస్ మ్యాచ్‌కు ప్రాధాన్యత ఇచ్చాడు. కరాచీ కింగ్స్ శిబిరంలోని సమాచారం ప్రకారం, వర్షం కారణంగా ముందురోజు సాధన భంగపడడంతో, వార్నర్ మిగిలిన సమయంలో తన జట్టును సమగ్రమైన విధంగా పరిశీలించేందుకు నిర్ణయించుకున్నాడు. కెప్టెన్‌గా తన ఆటగాళ్ల ప్రదర్శనను సమీక్షించి, సరిగా కాంబినేషన్లు అమలులో పెట్టేందుకు అతను ఫోకస్ చేశాడు. టోర్నీ మొదలయ్యే ముందు జట్టుతో సమయం గడపడం, వ్యూహాలను సెట్ చేయడం అనే లక్ష్యంతో మీడియా సమావేశాన్ని పక్కన పెట్టాడు. కెమెరాల ముందు మెరిసేందుకు కాదు, మైదానంలో జట్టును మెరిపించేందుకు సిద్ధమవుతున్నాడన్నది ఈ చర్య ద్వారా స్పష్టమవుతుంది. అతని గైర్హాజరీ తర్వాత, కరాచీ కింగ్స్ తరపున వైస్ కెప్టెన్ హసన్ అలీ మీడియా సమావేశంలో పాల్గొన్నాడు. హసన్, తన ఉత్సాహంతో పాటు జట్టుపై నమ్మకాన్ని వ్యక్తం చేస్తూ, ఈ సీజన్‌లో తమ ప్రదర్శన మళ్లీ చర్చకు వస్తుందని తెలిపాడు. నేషనల్ బ్యాంక్ స్టేడియంలో తమ ఆతిథ్యపు మ్యాచ్‌లు అభిమానులకు నిజమైన విజువల్ ట్రీట్‌గా ఉండబోతాయని హామీ ఇచ్చాడు.

ఇక కరాచీ కింగ్స్ జట్టును పరిశీలిస్తే, వారు ఈసారి బలమైన యూనిట్‌ను ఏర్పాటు చేసుకున్నారు. డేవిడ్ వార్నర్ నాయకత్వంలో, హసన్ అలీ, ఆడమ్ మిల్నే, అబ్బాస్ అఫ్రిది లాంటి గట్టి పేసర్లతో బౌలింగ్ విభాగం పటిష్టంగా ఉంది. బ్యాటింగ్‌లో జేమ్స్ విన్స్, కేన్ విలియమ్సన్, లిట్టన్ దాస్ లాంటి ప్రపంచ స్థాయి ఆటగాళ్లు జట్టులో ఉన్నారు. ఈ సమతుల్యమైన స్నేహితులతో కింగ్స్ జట్టు ప్రతిసారీ గెలుపు కోసం పోరాడనుంది.

అందరి దృష్టి ఇప్పుడు వార్నర్ నాయకత్వ శైలిపై ఉంది, అతను తన అంతర్జాతీయ అనుభవాన్ని ఎలా ఉపయోగించబోతున్నాడు? తన సారథ్యంలో జట్టును ఎలా ముందుకు తీసుకెళ్తాడు? అన్న ఆసక్తికరమైన ప్రశ్నలకు సమాధానాలు ఏప్రిల్ 12న ముల్తాన్ సుల్తాన్లతో జరిగే తొలి పోరులోనే బయట పడతాయి.

# పాత సారథికి మళ్లీ కొత్త పగ్గాలు..

## కేకేఆర్‌తో జరిగే పోరులో చెన్నై నిలబడుతుందా? తడబడుతుందా?



**ఐపీఎల్ సీజన్ 18 చెన్నై సూపర్ కింగ్స్‌కు అస్సలు కలిసిరాలేదనే చెప్పాలి. ఈ సీజన్‌లో చెన్నై ఐదు మ్యాచ్‌లు ఆడగా కేవలం ఒకే ఒక్క మ్యాచ్‌లో మాత్రమే విజయం సాధించింది. మిగతా నాలుగు మ్యాచుల్లో ఘోర పరాభావం ఎదుర్కొంది. ఐదు సార్లు టైటిల్ విన్నర్‌గా నిలిచిన చెన్నై సూపర్ కింగ్స్ ఈ సీజన్‌లో మాత్రం టేబుల్ చివరికి వెళ్లిపోయింది. ప్రస్తుతం ఐపీఎల్ పాయింట్ల పట్టికలో 9వ స్థానంలో కొనసాగుతోంది.**

**ఇక ఈ సీజన్‌లో జరిగిన మ్యాచ్‌లు అన్ని రుత్‌రాజ్ గైక్వాడ్ సారథ్యంలో జరిగాయి. అయితే గత మ్యాచ్‌లో మోచేతి గాయం కారణంగా రెగ్యులర్ కెప్టెన్ రుత్‌రాజ్ గైక్వాడ్ పలు మ్యాచ్‌లకు దూరమయ్యాడు. ఇక గాయం తగ్గే వరకు అతను వచ్చే పరిస్థితి కనిపించట్లేదు. దీంతో ఇక సీఎస్‌కే పగ్గాలు మళ్లీ మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోని చేతికి వచ్చాయి. దీంతో సీఎస్‌కే అభిమానుల్లో మళ్లీ ఉత్సాహం నెలకొంది. ధోని వచ్చాడుగా ఇక సీఎస్‌కే విజయాలకు బాటలు పడినట్టే అనే భావనకు వచ్చారు. కానీ అక్కడ పరిస్థితి మాత్రం మరోలా ఉంది. కొత్త సారథి ధోని ముందు ఎన్నో క్లిష్ట పరిస్థితులు ఉన్నాయి వాటన్నింటిన ఎదుర్కొని ముందుకు నడవాల్సి ఉంది.**


**ఇక ఈ సీజన్ మొదటి నుంచే చెన్నై ఆటగాళ్లు అంతంతమాత్రంగానే ఆడుతున్నారు. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్ అన్నింటిలో అంతగా రాణించలేకపోతున్నారు. 180 పరుగుల లక్ష్యాన్ని ఛేధించడానికి నానా అవస్థలు పడుతున్నారు. పవర్ ప్లే లోనే వరుస వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడుతున్నారు. ఇటు మిడిలార్డర్ విఫలం కావడం, వేగంగా పరుగులు సాధించలేక పోవడం, అటు బౌలర్ల వైఫల్యం చెన్నైకు పెను శాపంగా మారింది. బ్యాటింగ్‌లో కెప్టెన్ రుత్‌రాజ్ మినహా ఎవరూ అంతగా రాణించట్లేదు. ఇప్పుడు అతను కూడా గాయం కారణంగా మ్యాచ్‌కు దూరమయ్యాడు. దీంతో చెన్నై పరిస్థితి మరింత దీనంగా మారిందనే చెప్పవచ్చు. దీంతో చెన్నై బ్యాటింగ్ లైనప్‌పై అభిమానుల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. రుత్‌రాజ్ స్థానాన్ని ఎవరు బర్తీ చేస్తారనే సందేహంలో ఫ్యాన్స్ పడిపోయారు. ఇక బ్యాటింగ్ లైనప్ మార్పులతో పాటు బౌలింగ్‌లోనూ మార్పులు చేయాల్సి ఉంది. ఇక మ్యాచ్ పగ్గాలు ధోనికి వచ్చాయి కాబట్టి మ్యాచ్ విజయవాలపై అభిమానుల్లో మళ్లీ ఆశలు చిగురించాయి. ఇలాంటి పరిస్థితులు కెప్టెన్ కూల్‌కు పెద్ద విషమమే కాదని..ఇకపై ఆడే మ్యాచుల్లో ఖచ్చితంగా సీఎస్‌కే నెగ్గుతుందని భావిస్తున్నారు. ఇక ఐపీఎల్ 2025లో భాగంగా ఇవాళ చెపాక్ వేదికగా డిఫెండింగ్ చాంపియన్ కోల్ కతా నైట్ రైడర్స్ ను చెన్నై సూపర్ కింగ్స్ ఢీకొట్టబోతుంది. ఈ మ్యాచ్‌లో సీఎస్‌కేకు ఎంఎస్ ధోని సారథిగా వ్యవహరించను న్నారు. వరుస ఓటములతో డీలా పడిపోయిన సీఎస్‌కేను కెప్టెన్ కూల్ ఎలా ముందుకు తీసుకెళ్తారు..కేకేఆర్‌తో జరిగే పోరులో నిలబడతారా..లేదా తడబడతారా అనేది చూడాల్సి ఉంది.**

అయితే ఈ సీజన్‌లో కేకేఆర్ ఐదు మ్యాచ్‌లు ఆడి రెండు విజయాలతో ఐపీఎల్ టేబుల్‌లో ఆరో స్థానంలో ఉండగా.. ఇప్పటి వరకు ఐదు మ్యాచ్ లు ఆడిన చెన్నై.. నాలిగింటిలో ఓడిపోయి, ఒక్క మ్యాచ్‌లో గెలిచి టేబుల్‌లో తొమ్మిదవ స్థానంలో ఉంది. అయితే ఇకపై జరగబోయే తొమ్మిది మ్యాచుల్లో కనీసం ఏడు మ్యాచుల్లో గిలిస్తేనే చెన్నైప్లే ఆఫ్స్‌కు చేరే అవకాశం ఉంది.

# ఐపీఎల్‌కు దూరమైన తర్వాత తొలిసారి స్పందిస్తూ షాకింగ్ కామెంట్స్ చేసిన రుతురాజ్ గైక్వాడ్!

**ముఖ్యంగా కెప్టెన్సీ విషయంలో..రుతురాజ్ గైక్వాడ్ మోచేయి గాయంతో ఐపీఎల్ 2025 సీజన్ నుంచి వైదొలిగాడు. అతని స్థానంలో మహేంద్ర సింగ్ ధోని కెప్టెన్‌గా బాధ్యతలు స్వీకరించాడు. చెన్నై సూపర్ కింగ్స్ ప్రస్తుతం పేలవ ప్రదర్శన చేస్తున్న నేపథ్యంలో ఈ గాయం జట్టుకు తీవ్రమైన దెబ్బ. ప్లే ఆఫ్స్ చేరడం కష్టమే అయినప్పటికీ, ధోని నాయకత్వంలో జట్టు పుంజుకుంటుందని ఆశిస్తున్నారు. రుతురాజ్ తన సందేశంలో జట్టుకు తన మద్దతు ఉంటుందని తెలిపాడు.**

చెన్నై సూపర్ కింగ్స్ జట్టు కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ గాయం కారణంగా ఈ ఐపీఎల్ సీజన్‌లోని మిగిలిన మ్యాచ్‌లకు దూరమైన విషయం తెలిసిందే. మార్చి 30న రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో తుషార్ దేశ్‌పాండే బౌలింగ్‌లో రుతురాత్ మోచేయికి గాయమైంది. దీంతో అతను టోర్నీకి పూర్తిగా దూరమయ్యాడు. రుతురాజ్ దూరం కావడంతో అతని స్థానంలో ఆ జట్టు మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోని కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. ఈ క్రమంలో టోర్నీకి దూరమైన రుతురాజ్ తొలిసారి స్పందించాడు. రుతురాజ్ మాట్లాడుతూ.. "అందరికీ నమస్కారం, నేను రుతురాజ్.





దురదృష్టవశాత్తూ మోచేయి గాయం కారణంగా ఐపీఎల్‌లో మిగతా మ్యాచ్‌లకు దూరం కావడం నిజంగా బాధగా ఉంది. కానీ, మీ అందరికి సపోర్ట్‌కు ధన్యవాదాలు. ఈ సీజన్‌లో మేం(సీఎస్‌కే) మేము కొంతకాలంగా ఇబ్బంది పడుతున్నాం, కానీ, ఓ యంగ్ వికెట్ కీపర్ టీమ్‌ను నడిపించబోతున్నాడనే విషయం మీకు తెలిసిందే. సో.. పరిస్థితులు మారుతాయని ఆశిస్తున్నాను. నేను జట్టుతో ఉంటాను, వారికి నా సపోర్ట్ ఇస్తాను. ప్రస్తుతం మేమున్న పరిస్థితి నుండి బయటకు తీసుకురావాలని కోరుకుంటున్నాను. కానీ కొన్ని విషయాలు మన కంట్రోల్‌లో ఉండవు. అయితే నేను డగ్-అవుట్ నుండి టీమ్‌కు నా సపోర్ట్ అందిస్తాను. సీజన్‌లో రాబోయే మ్యాచ్‌ల్లో మంచి ఫలితాలు వస్తాయని ఆశిస్తున్నాను. థ్యాంక్యూ" అని రుతురాజ్ సీఎస్‌కే తన ఎక్స్ హ్యాండిల్‌లో పోస్ట్ చేసిన వీడియోలో పేర్కొన్నాడు.

కాగా ఈ సీజన్‌లో సీఎస్‌కే ప్రదర్శన ఫేలవంగా ఉన్న విషయం తెలిసిందే. తొలి మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్‌ను చెపాక్‌లో ఓడించిన చెన్నై, మళ్లీ విజయం ముఖం చూడలేదు. వరుసగా నాలుగు మ్యాచ్‌లు ఓడిపోయి.. ప్లే ఆఫ్స్ అవకాశాలు సంక్లిష్టం చేసుకుంది. వాళ్లకు ఇంకా 9 మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి. వాటిలో కనీసం 6 గెలిస్తే నెట్ రన్‌రేట్ ఆధారంగా ప్లే ఆఫ్స్ అవకాశం ఉంటుంది. లేదంటే.. ఈ సీజన్‌లో ప్లే ఆఫ్స్ కష్టమే. మరి ఈ పరిస్థితిని మాస్టర్ మైండ్ ధోని ఎలా హ్యాండిల్ చేస్తాడో చూడాలి.




# మోడ్రన్ వధువుగా.. శ్రీదేవి కూతురు

తెలుగు ప్రేక్షకులకు ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేని పేరు శ్రీదేవి. దేశ వ్యాప్తంగా పాపులారిటీని సొంతం చేసుకుని, బాలీవుడ్ సీనియర్ స్టార్ హీరోయిన్‌గా వెలుగు వెలిగిన శ్రీదేవి ఇద్దరు కుమార్తెలు హీరోయిన్స్‌గా ఎంట్రీ ఇచ్చారు. జాన్వీ కపూర్ బాలీవుడ్‌లో ఇప్పటికే పలు సినిమాల్లో నటించింది. తెలుగులో ఎన్టీఆర్‌కి జోడీగా దేవర సినిమాతో ఎంట్రీ ఇచ్చింది. ప్రస్తుతం రామ్ చరణ్, బుచ్చిబాబు కాంబోలో రూపొందుతున్న పెద్ది సినిమాలో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తున్న విషయం తెల్సిందే. గతంలో చిరంజీవి, శ్రీదేవి జోడీని చూసిన ప్రేక్షకులు ఇప్పుడు రామ్ చరణ్, జాన్వీ కపూర్ జోడీని చూడటం కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. జాన్వీ కపూర్ హీరోయిన్‌గా ఇప్పటికే సెటిల్ కాగా చిన్నమ్మాయి ఖుషి కపూర్ సక్సెస్ కోసం ప్రయత్నాలు చేస్తుంది. ఇప్పటికే ఈమె సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టి ది ఆర్చీస్, లవ్‌యాపా, నదానియన్ లతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అక్క జాన్వీ కపూర్ మాదిరిగానే ఖుషి కపూర్‌కి సక్సెస్‌లు వెంట వెంటనే దక్కడం లేదు. బాలీవుడ్‌లో బ్రేక్ కోసం ప్రయత్నాలు చేస్తున్న ఖుషి కపూర్ సోషల్ మీడియాలో మాత్రం రెగ్యులర్‌గా స్టార్ హీరోయిన్స్‌కి ఏమాత్రం తగ్గకుండా అందమైన ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. తాజాగా ఈమె షేర్ చేసిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న విషయం తెల్సిందే. ఈసారి ప్రముఖ మ్యాగజైన్ కవర్ పేజీపై కనిపించింది. మానిఫెస్ట్ కవర్ పేజ్‌పై ఖుషీ కపూర్ మోడ్రన్ వధువుగా కనిపించింది. డిఫరెంట్ హెయిర్ స్టైల్‌తో పాటు, గ్రీన్ స్టోన్స్‌ను కలిగిన నెక్ హారంను ధరించి, అంతకు మించి మోడ్రన్ ఔట్ ఫిట్‌ను ధరించింది. సాధారణంగానే అందంగా, ఆకర్షణీయంగా కనిపించే ఈ అమ్మడు తాజా ఫోటోలతో ఓ రేంజ్‌లో ఆకట్టుకుంది. ఖుషి కపూర్ అక్క జాన్వీ కపూర్‌కి ఏమాత్రం తగ్గలేదు. రెండు మూడు ఏళ్ల క్రితం ఖుషి కపూర్ హీరోయిన్‌గా సెట్ కాదు అని విమర్శలు చేసిన వారే ఇప్పుడు ఆమె అందానికి ఫిదా అవుతున్నారు. ఇండస్ట్రీలో ఉన్న హీరోయిన్స్‌లో చాలా మందితో పోల్చితే ఖుషి కపూర్ బెస్ట్ హీరోయిన్ అనే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. న్యూయార్క్‌లోని ఫిల్మ్ అకాడమీలో సంవత్సరం పాటు నటన కోర్స్ చేసిన ఖుషి కపూర్ నటనతో ఇప్పటి వరకు నటించిన ప్రతి సినిమాలోనూ అలరించింది. కానీ లక్ కలిసి రాకపోవడంతో సినిమాలు హిట్ కావడం లేదు. అక్క జాన్వీ కపూర్ ఎలా అయితే సోషల్ మీడియా ద్వారా పాపులారిటీని సొంతం చేసుకుని ఆకట్టుకుందో, ఆఫర్లు దక్కించుకుందో అలాగే ఈ అమ్మడు అందమైన ఫోటోలతో అలరిస్తోంది. ముఖ్యంగా ఈ అమ్మడు తన అందాల ఆరబోతతో ఎప్పటికప్పుడు సోషల్ మీడియా ద్వారా వైరల్ అవుతోంది. ముందు ముందు కూడా ఈమె నటిగా రాణించాలంటే ఇలాంటి అందమైన ఫోటో షఉట్స్, కవర్ స్టిల్స్ తప్పనిసరి అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

# వైష్ణవీ కి స్క్రిప్ట్ పరీక్ష మొదలైంది!

ఓ సినిమాతో గుర్తింపు రావడం సులభం కాదు కానీ వైష్ణవీ చైతన్య 'బేబి' మూవీతో అదిరిపోయే ఎంట్రీ ఇచ్చింది ఆ సినిమాలో ఆమె నటన, గ్లామర్ బీభత్సంగా పండాయి. యూత్‌కు కాసేపు ఆమె పేరే హాట్ టాపిక్‌గా మారింది. తెలుగు అమ్మాయిలకు అవకాశాలు తక్కువ అన్న మాటను తుడిచేసింది వైష్ణవీ. ఇతర భాషల నుంచి వచ్చిన హీరోయిన్స్‌ను పోటీకి తెచ్చింది. ఇంతవరకూ సాలిడ్ క్రేజ్ సంపాదించుకుంది అయితే ఇప్పుడు అసలైన టెస్ట్ మొదలైంది అంటున్నారు సినీ'లవ్ మీ' చిత్రంతో మళ్లీ ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఇది రొమాంటిక్ హారర్ థ్రిల్లర్ జోనర్. అభిమానులు ఆమె కోసం థియేటర్లకు వెళ్లారు. కానీ అక్కడే ఓ నిరాశ ఎదురైంది. స్క్రీన్‌పై ఆమె పాత్రకు బలముండలేదని ఫీల్ అయ్యారు. ఫ్యాన్స్ చెబుతున్నారు. "పాత్రలో స్ట్రాంగ్ కంటెంట్ ఉండాలి. కేవలం హవా చాలు కాదు. ఈ పాయింట్‌ను ఆమె గ్రహించాల్సిన అవసరం ఉంది. ఇప్పుడు విడుదలైన 'జాక్' సినిమాకూడా అదే పరిస్థితి. ఆమె పాత్రకు పెద్దగా ప్రాధాన్యం లేదంటూ కామెంట్లు వస్తున్నాయి. ఒక హీరోయిన్‌గా స్థిరపడాలంటే కథల ఎంపిక కీలకం. మొదటి సినిమా హిట్ అవ్వడమే కాదు, తర్వాతి అవకాశాలు జాగ్రత్తగా ఎంచుకోవాలి. ఈ విషయంలో వైష్ణవీ ఇంకాస్త సీరియస్‌గా ఆలోచించాల్సిన సమయం ఇది. ఫ్యాన్స్ చెబుతున్న మాటలేంటంటే %-% తొలిపోటీతోనే టెంపో వచ్చిందని ఊరుకుంటే చాలు. తర్వాతి తప్పులు పబ్లిక్ మర్చిపోవు. కథల ఎంపిక విషయంలో ఆమె తడబడుతున్నట్లు టాక్. స్క్రీన్‌ప్లే బలంగా లేకపోతే ఎవరైనా నలుగురిలో కలిసిపోతారు. ఇకనైనా వైష్ణవీ తన స్క్రిప్ట్ సెలక్షన్‌ను కఠినంగా తీసుకోవాలి. అలా చేస్తేనే ఆమె కెరీర్ లాంగ్ రన్‌లో మెరుస్తుంది. ప్రతిభ ఉందని 'బేబి'తో చూపించిందని వాళ్లు గుర్తు చేస్తున్నారు. అందుకే 'స్క్రిప్ట్ క్వాలిటీ' విషయాన్ని విస్మరించకూడదు ఒక్క గ్లామర్‌తోనే మార్కెట్ నిలబడదు. బలమైన పాత్రలతోనే ప్రేక్షకుల హృదయంలో నిలదొక్కుకోవచ్చు. వైష్ణవీకి నటన ఉంది. గ్లామర్ ఉంది. ఇప్పుడు అవసరం మంచి కథలు. అలాంటి నిర్ణయాలు తీసుకుంటే, ఆమె నెక్స్ట్ స్టార్ హీరొయిన్ అనడంలో సందేహం లేదు.



# టెన్నిస్ రాకెట్ పట్టిన ముద్దుగుమ్మ

ఈమధ్య కాలంలో తెలుగు సోషల్ మీడియాలో దేవియాని శర్మ పేరు ప్రముఖంగా వినిపిస్తుంది. ఈమె సేవ్ ది టైగర్స్‌లో నటించడం ద్వారా ఒక్కసారిగా పాపుతారిటీని సొంతం చేసుకుంది. అంతకు ముందు ఈమె పలు సినిమాల్లో, సిరీస్‌ల్లో నటించినప్పటికీ రాని గుర్తింపు సేవ్ ది టైగర్స్ వెబ్ సిరీస్‌తో దక్కించుకుంది. మొదటి సీజన్‌లో నటనతో ఆకట్టుకున్న ఈమె ఆ తర్వాత అందంతో అలరించింది. తక్కువ సమయంలోనే సోషల్ మీడియాలో అత్యధిక ఫాలోవర్స్‌ను సొంతం చేసుకున్న ఈ అమ్మడు టాలీవుడ్‌లో వరుస ఆఫర్ల కోసం వెయిట్ చేస్తోంది. త్వరలోనే ఈమె మరో సినిమా, సిరీస్‌లో నటించబోతున్నట్లు తెలుస్తోంది.

సేవ్ ది టైగర్స్ వెబ్ సిరీస్‌లో శ్రీమతి పాత్రలో కనిపించి పద్దతి అయిన ఔట్ ఫిట్‌లో కనిపించడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించింది. అయితే ఈమె సోషల్ మీడియాలో షేర్ చేసే ఫోటోలు మాత్రం హీట్ పెంచే విధంగా ఉంటాయి. వెబ్ సిరీస్‌లో చూసిన దానికి, ఈమె షేర్ చేసే ఫోటోలకు చాలా భిన్నంగా ఉంటుంది అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తూ ఉంటారు. ఈ మధ్య కాలంలో ఈమె ఇన్‌స్టాలో షేర్ చేస్తున్న ఫోటోలు, వీడియోలు రెగ్యులర్‌గా వైరల్ అవుతూ వస్తున్నాయి. ముఖ్యంగా ఈమె స్కిన్ షో ఫోటోలు అందరి దృష్టిని ఆకర్షిస్తూ చూపు తిప్పుకోనివ్వడం లేదు అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.

ఇన్‌స్టాగ్రామ్‌లో దేవియాని శర్మకు దాదాపు రెండున్నర లక్షల మంది ఫాలోవర్స్ ఉన్నారు. వరుసగా ఈమె షేర్ చేస్తున్న అందమైన ఫోటోల కారణంగా, సమ్మర్‌లో మరింత హీట్ పెంచే విధంగా ఈమె షేర్ చేస్తున్న పోటోల కారణంగా మరింత వైరల్ అవుతూ వస్తోంది. విభిన్నమైన ఔట్ ఫిట్ ధరించడం ద్వారా ఎప్పుడూ వైరల్ అవుతూ ఉంటుంది. తాజాగా మరోసారి ఈమె అందమైన ఫోటోలను షేర్ చేసింది. తాజా ఫోటోల్లో టెన్నిస్ రాకెట్ చేతిలో పట్టి, పొట్టి స్కర్ట్ ధరించి ఫోటోలకు ఫోజ్ ఇచ్చింది. నడుము అందం చూపిస్తూ కవ్వించే చూపులతో దేవియాని శర్మ స్టార్ హీరోయిన్ మెటీరియల్ అన్నట్లుగా కామెంట్స్ దక్కించుకుంటుంది.

ఇంత అందంగా ఉన్న దేవియాని శర్మకు పెద్దగా ఆఫర్లు రాకపోవడం విడ్డూరంగా ఉంది అంటూ కొందరు కామెంట్స్ చేస్తున్నారు. టాలీవుడ్‌లో ప్రస్తుతం ఉన్న హీరోయిన్స్‌లో చాలా మందితో పోల్చితే దేవియాని శర్మ చాలా అందంగా ఉంది అంటూ కొందరు కామెంట్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో దేవియాని శర్మ ఇదే స్థాయిలో అందమైన ఫోటోలను షేర్ చేస్తూ ఉంటే ఏదో ఒక రోజు ఈమె కచ్చితంగా మంచి గుర్తింపు దక్కించుకోవడం మాత్రమే కాకుండా నటిగానూ బిజీ అయ్యే అవకాశాలు ఉన్నాయంటూ మీడియా సర్కిల్స్ వారు అంటున్నారు.



# అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి' సినిమా రివ్యూ

**ఓ బుల్లితెర బృందం నుంచి వెండితెరకు: ఆకట్టుకున్న ప్రయత్నం**

బుల్లితెరపై మంచి గుర్తింపు తెచ్చుకున్న ప్రదీప్ మాచిరాజు, దీపిక పిల్లి, నితిన్ భరత్, ఇలా చాలామంది యాంకర్స్, నటులు కలిసి వెండితెరపై రావడం. 'ఢీ' షో ద్వారా పేరుగాంచిన ఈ తారలు ఇప్పుడు "అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి" అనే చిత్రంలో ప్రేక్షకుల ముందుకొచ్చారు. ఇప్పటికే యాంకర్‌గా ప్రేక్షకుల మనసు గెలుచుకున్న ప్రదీప్, ఇప్పుడు హీరోగా తన స్థానం బలపర్చుకునే ప్రయత్నం చేస్తున్నాడు. ఈ సినిమా ద్వారా దీపిక పిల్లి హీరోయిన్‌గా ఎంట్రీ అవడం, నితిన్ భరత్ దర్శకుడిగా పరిచయం కావడం విశేషం. ఈ సినిమాకి ప్రధాన బలంగా నిలిచింది %-% హాస్యం. ఫస్ట్ హాఫ్ మొత్తం ప్రేక్షకుల్ని నవ్వుల జల్లు కురిపించేలా రూపుదిద్దారు. ముఖ్యంగా సత్య, గెటప్ శ్రీను చేసిన కామెడీ సీన్లు అదిరిపోయాయని అంటున్నారు.




వారి కామెడీ టైమింగ్, స్క్రీన్ ప్రెజెన్స్, పాత్రల మధ్య ఏర్పడిన సెన్సాఫ్ హ్యూమర్ నిజంగా మంచి ఎంటర్టైన్‌మెంట్‌ను ఇచ్చిందని ప్రేక్షకుల అభిప్రాయం. ఇక ప్రదీప్–దీపిక పిల్లి జంటగా కనిపించడం కూడా ఓ రిఫ్రెషింగ్ అనుభూతిని కలిగించింది. వీరిద్దరి కెమిస్ట్రీ బాగానే పని చేసిందని చెప్పవచ్చు. ఈ సినిమాకు సంబంధించి మ్యూజిక్ పరంగా పెద్దగా గుర్తింపు పొందే పాట ఏదీ లేకపోవడం ఓ మైనస్. గతంలో "30 రోజుల్లో ప్రేమించడం ఎలా" సినిమాలో ఒకే ఒక్క పాటే సినిమా మీద బజ్‌ను తీసుకురాగా, ఈ సినిమాలో ఆ రేంజ్‌లో నెమ్మదిగా వైరల్ అయ్యే పాట లేదు. ఇది ప్రమోషనల్ పరంగా కొంత తగ్గిపోయిందనే చెప్పాలి. అయితే విజువల్స్ పరంగా సినిమాను స్టైల్‌గా తీర్చిదిద్దారు. ప్రొడక్షన్ వాల్యూస్ మెరుగ్గా కనిపించాయి.

**స్క్రిప్ట్‌లో ఉన్న లోటుపాట్లు**

సినిమా మొత్తం లైట్ హార్ట్ ఎంటర్టైనర్‌గా ఉంటుంది. మొదటి భాగం నవ్వుల పంట పండిస్తే, రెండవ భాగంలో కొంచెం ఇబ్బందిగా మారినట్టు ప్రేక్షకులు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా ఇంటర్వెల్ ముందు కొన్ని సన్నివేశాలు బాగా ఉంటే సినిమాకి మరింత స్థాయి వచ్చేది. క్లైమాక్స్ కూడా కొంత టెంప్లేట్ తరహాలో సాగిపోయినట్టు భావనలు వ్యక్తమవుతున్నాయి.

TELUGU RASTRAM . Printed, Published and Owned by A.RAJASEKHAR. Printed at Ajay Sri Printers, D.No. 4/151, Aithabathulavari centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P Published at D.No. 4-151, Aithabathulavari Centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P. Editor: A.RAJASEKHAR, . RNI NO. APTEL/2016/66202, email: telugurastram2016@gmail.com, Phone No. 8074368339